




వివరాలు లోపలి పేజీల్లో..

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 11, జూలై 2025 — 16 పేజీలు


# నేడు జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటన

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించనున్న మంత్రి

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఈ నెల 14 న తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో జరుగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను నేడు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించనున్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించనున్నారు. ఆ తర్వాత మోతే మండల కేంద్రంలో ఎత్తిపోతల పథకాలపై సమీక్ష చేస్తారు. కోదాడ పట్టణంలో 5.10 కోట్లతో నిర్మించా తలపెట్టిన నీటిపారుదల శాఖ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 8 కోట్ల అంచనా వ్యయంతో చిలుకూరు మండల కేంద్రం నుండి జెర్రీపోతుల గూడెం వరకు నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. హుజూర్నగర్ మండలం వేపల సింగారం నుండి మేళ్లచెరువు మీదుగా తిరుపతయ్య తండా వరకు 2.31 కోట్లతో నిర్మించ తలపెట్టిన రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు. హుజూర్నగర్ మండలం లక్కవరం నుండి మగ్దూనగర్ వరకు 2.0 కోట్లతో నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పేషెంట్లకు నిర్మించిన నూతన భవనంతో పాటు రక్తనిధి కేంద్రాన్ని

2వ పేజీలో..



2 లో..

## రెవెన్యూ సమస్యలను తక్షణమే..
# క్లియర్ చేయాలి

## తహశీల్దార్‌లకు కలెక్టర్ ఆదేశం

భువనగిరి, జులై 10 ప్రభాతవార్త

భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మండల తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్ మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవచూపాలన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ త్వరతగతిన వాటిని పరిష్కరించాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం

## పంచాయతీల ప్రగతి..
# పరిశీలన

## స్వచ్ఛ పురస్కారాలకు గ్రామాల ఎంపిక

**పరిశీలనకు రానున్న కేంద్ర బృందాలు**

**గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చర్యలు**

**ఒక్కొక్క జిల్లాలో 20 గ్రామ పంచాయితీల ఎంపికకు నిర్ణయం**


**ప్రతి గ్రామంలో 16 గృహాల్లో సర్వే**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వివిధ పథకాల కింద నిధులను మంజూరు చేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలో విద్య, వైద్యం, రహదారులు, మంచినీరు, విద్యుత్తు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి నూతన పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. దీంతో గ్రామాలు అగ్ర భాగాన అభివృద్ధిలో నిలుస్తున్నాయి. ప్రస్తుతము ఏ గ్రామాన్ని చూసినా కనీస సౌకర్యాలు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం కూడా పలు పథకాలను ప్రవేశపెట్టి నిధులు మంజూరు చేస్తూ గ్రామాల పురోభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయ తీలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర

2 లో..






## ఆంధ్రా, తెలంగాణ సెంటిమెంట్‌తో కేసీఆర్ కుట్ర

### భువనగిరి ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి



2వ పేజీలో..

# పంచాయతీల ప్రగతి పరిశీలన

(మొదటి పేజీ తరువాయి..)

ముందుకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వము స్వచ్ఛ సర్వేక్షన్ పథకం కింద గ్రామాల్లో జరుగు తున్న అభివృద్ధి ప్రగతిని పరిశీలించేలా కార్యా చరణ ప్రణాళికను రూపొందించింది. ప్రగతిని పరిశీలించేందుకు గాను కేంద్ర బృందాలను గ్రామాలకు పంపేందుకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. గ్రామాల ప్రగతి ని పరిశీలించి మెరుగుగా ఉంటే స్వచ్ఛ పురస్కారాలకు ఎంపిక చేయనున్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో కేంద్ర బృందాలు పర్యటించి గ్రామాల ప్రగతిని పరిశీలించి నివేదికలను అందజేయనున్నారు. త్వరలో గ్రామాల్లో ఈ బృందాలు పర్యటించను న్నాయి. సర్వే బృందాలు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంచేలా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు అధికారులు కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నారు. కేంద్ర బృందాలు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్!!2025 పథకం కింద నిర్మించిన మరుగుదొడ్లు, నిర్వహణ, గ్రామాల్లో పారిశుధ్య పనుల పరిస్థితి, సురక్షిత మంచినీటి సరఫరా తదితర అంశాలను కేంద్ర బృందాలు పరిశీలించనున్నాయి. అంతేకాకుండా వ్యర్ధాల సేకరణ బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య పరిస్థితులు అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలు ఇంకుడు గుంతల నిర్మాణము వాటి నిర్వహణ ఎలా ఉంది తదితర అంశాలను పరిశీలిస్తారు. కేంద్ర బృందం సభ్యులు స్వచ్ఛ సర్వేక్షన్ పథకం కింద చేసిన పనులు నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నాయా లేదా స్పష్టంగా పరిశీలిస్తారు. నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తిచేస్తే సదరు పనులకు మార్కులను కూడా కేటాయించి స్వచ్ఛ పురస్కారాలకు ఎంపిక చేస్తారు. ఒక్కొక్క జిల్లాలో 20 వరకు గ్రామపంచాయతీలను స్వచ్ఛ పురస్కారాల కింద ఎంపిక చేయనున్నారు. ఎంపిక చేసిన ఒక్కొక్క గ్రామంలో 16 గృహాలను సర్వే చేస్తారు. సర్వే పూర్తి చేసిన తర్వాత ఆ వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో నమోదు చేస్తారు. ప్రగతిలో మెరుగైన గ్రామాలను గుర్తించి ఎంపిక చేసి అనంతరము మరోసారి పరిశీలించి స్వచ్ఛ పురస్కారాన్ని అందజేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1781 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486, నల్లగొండ జిల్లాలో 868, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఒక్క జిల్లాలో 20 గ్రామాల చొప్పున 60 గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేయనున్నారు. జరిగిన ప్రగతిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఎంపిక చేసిన గ్రామాలలోని గృహాలలో మరుగుదొడ్ల నిర్మాణము వాటి వినియోగము ఎలా ఉంది పరిశీలిస్తారు. ఇంకుడు గుంతలు నిర్మించారా లేదా చూస్తారు. చెత్త నిర్వహణ ఎలా ఉందో పరిశీలిస్తారు. తడి, పొడి చెత్తలు వేరుచేసి డంపింగ్ యార్డ్ లకు తరలించి కంపోస్టు ఎరువులను తయారు చేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని కేంద్ర బృందం పూర్తిస్థాయిలో పరిశీలిస్తుంది. చాలా గ్రామాలలో చెత్తను వేరు చేయకుండా ఒకే చోట దంపు చేస్తున్నారు. కంపోస్ట్ ఎరువులను తయారు చేయడం లేదు. దీంతో చెత్త నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. నిత్యము వ్యర్థాలను ఎలా సేకరిస్తున్నారు చూస్తారు. ఎంపిక చేసిన గ్రామాలకు కేంద్ర బృందాలు రానున్న నేపథ్యంలో ఆ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటు న్నారు. ఈ పథకానికి ఎంపిక అయ్యేందుకు గ్రామాలు పోటీ పడుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్లను ఇవ్వడంతో గ్రామంలో చెత్త ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. గృహాల్లోని చెత్తను కూడా ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యాడ్ లకు తరలిస్తున్నారు.

దీంతో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంటున్నాయి. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో కొన్ని గ్రామాలలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలంటే వేతనాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీ నుండి నెలకు 8500 రూపాయలు వేతనం చెల్లించాలి. నిధుల కొరతతో ఎక్కువమంది పారిశుధ్య కార్మికులను నియమించడానికి ఇబ్బంది కలుగుతుంది. ప్రభుత్వమే నిధులు మంజూరు చేసి వేతనాలు చెల్లిస్తే ఎక్కువ మందిని పారిశుద్ధ్య కార్మికులను నియమించుకుంటే గ్రామాలను మరింత పరిశుభ్రంగా తయారు చేయవచ్చు. ప్రతి గ్రామము స్వచ్ఛ పురస్కారాలకు ఎన్నిక అయ్యే అవకాశం ఉంటుంది. ఈ పురస్కారాలు గ్రామాలలో పోటీ తత్వాన్ని పెంచుతాయి. ప్రతి గ్రామపంచాయతీ పురస్కారం పొందేందుకుగాను గ్రామాలను స్వచ్ఛగా తయారు చేసుకునే అవకాశం ఉంటుంది.

# ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంట్‌తో కెసిఆర్ కుట్ర

## మిగులు బడ్జెట్ తో అధికారంలోకి వచ్చి 8 లక్షల కోట్ల అప్పు చేశాడు

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి



**భువనగిరి రూరల్ జులై 10 ప్రభాతవార్త**

తెలంగాణ, ఆంధ్ర సెంటిమెంట్ ను రగిల్చి కెసిఆర్ మరోసారి కుట్ర చేస్తున్నారని ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పై ర చేస్తున్నారని, పదేళ్ల అధికారంలో ఉండి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అందుకే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తత తో ఉండి కుట్ర చేసే ప్రయత్నాలు ప్రజలకు వివరించాలని అన్నారు.గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ లకే పరిమితమైంది మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 60000 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక హరీష్ రావు, కేటీఆర్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును రగిలించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బనకచర్ల బంకను మనకు రుద్దుదామని ప్రయత్నం చేస్తున్నారని,ఆరు నూరైనా బనకచర్ల ప్రాజెక్టును కొనసాగానివ్వమని అన్నారు.కేటీఆర్ నువు ఆఫ్రల్ ఎమ్మెల్యే వి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి నీది కాదని,మీ నయనను అసెంబ్లీలో చర్చకు సిద్ధం చెయ్యిమని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ మొదటి అపెక్స్ కమిటీ లోనే మనకు రావలసిన నీళ్లపై కొట్లాడి ఉంటే ఈ సమస్య ఉండేది కాదని, కృష్ణాజిల్లాలో తెలంగాణకు రావలసిన 299 టీఎంసీలను 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు వాడుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరము 280 టీఎంసీలను వాడుకున్నట్లు తెలిపారు. ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వచ్చే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి మా సత్తా చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి,, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభిస్తారు. హుజూర్నగర్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరి స్తారు. హుజూర్నగర్ లో 7.99 కోట్లతో నిర్మించనున్న నీటిపారుదల శాఖ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తారు. గరిడేపల్లి మండలం పొను గోడు బస్టాండ్ నుండి గరిడేపల్లి మెయిన్ రోడ్డు వరకు 50 లక్షలతో నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అదేవిధంగా గరిడేపల్లి మండలం పొనుగోడు నుండి అప్పన్నపేట వరకు 3.15 కోట్లతో నిర్మించు తలపెట్టిన రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. గరిడేపల్లి మండలం గానుగ బండ నుండి హనుమంతయ్య గూడెం వరకు 3.50 కోట్లతో నిర్మించే రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు. గానుగ బండ నుండి ప రెడ్డి గూడెం వరకు 1.40 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు. కల్మలచెరువు నుండి బొత్తలపాలెం వరకు 3.50 కోట్లతో నిర్మిస్తున్న, కలమల చెరువు నుండి గానుగ బండ వరకు 2.80 కోట్లతో నిర్మిస్తున్న, కలమల చెరువు నుండి దర్శించర్ల వరకు 3.50 కోట్లతో నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. కలమల చెరువు నుండి పాలకీడు సబ్ స్టేషన్ వరకు 4.20 కోట్లతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# రెవెన్యూ సమస్యలను తక్షణమే క్లియర్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరిం చేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు.అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి ,మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జై తెలంగాణ అనని సీఎం మనకు అవసరమా..?

## జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత

**కొత్తగూడెం, జులై 10 ప్రభాతావార్త :**

జై తెలంగాణ అనని సీఎం రేవంత్ రెడ్డి అని, అవినీతి చక్రవర్తి అసమర్ధ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా? అని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగిన జాగృతి సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత సీఐటీయూ జిల్లా కాయకుడు డి. వీరన్నకు, మరికొంతమంది వివిధ సంఘాల నాయకులకు జాగృతి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల్లో మహిళలకు, దివ్యాంగులకు, యువతకు, విద్యార్థులకు, వృద్ధులకు ఒకరేమిటీ అందరికీ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువే ఇస్తామని, అబద్ధపు, మోసపు మాటలు మాట్లాడి హామీలు, గ్యారెంటీలు ఇచ్చి ఒక్కటీ కూడా సక్రమంగా అమలు చేయకుండా దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ సీఎం రేవంత్రెడ్డి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మహిళలకు నెలకు 2500, దివ్యాంగులకు రూ.8000, పెన్షన్ రూ.4000 ఇస్తానని, కళ్యాణలక్ష్మీ ౖ, షాదీముబారక్ పథకం ద్వారా తులం బంగారం కూడా ఇస్తానని హామీలు ఇచ్చి ఒక్కటీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ యావత్తు తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన మోసగాడు రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, లేకుంటే ప్రజలే ఈ ప్రభుత్వ భరతం పడతారని హెచ్చరించారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం, హక్కులు గాలికి వదిలేశారని, ఆనాడు కేసీఆర్ డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి సంస్థను కాపాడుకుంటే నేడు సమస్యలు నట్లుగా వ్యవహరిస్తూ, బొగ్గు గనులను ప్రైవేట్పరం చేయాలని చూస్తున్నారని, ప్రైవేట్పరం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఐటీసీ కర్మాగారం వల్ల కాలుశ్యం పెరిగి ప్రజలు ఇబ్బందులుపడు తున్నారని, ముగ్గురు మంత్రులు ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్లో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని ఈ అంశంపై ప్రధాని మోడీ, ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబుకు లేఖలు రాస్తున్నామని, ఆ ప్రాంత ప్రజల సమస్యలు అర్థం చేసుకొని తిరిగి భద్రాచలంలో విలీనం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఘనంగా ధర్మచక్ర ప్రవర్తన మహోత్సవ వేడుకలు

*నాగార్జునసాగర్: ప్రభాతవార్త జూలై 10 :.*

నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధ వనంలో సిద్ధార్థుడు బుద్దునిగా మారిన తర్వాత ఆషాడ పౌర్ణమి రోజున తన పూర్వ శిష్యులకి ఇచ్చే మొదటి ఉపన్యాసాన్ని పురస్కరించుకొని ధర్మ చక్ర ప్రవర్తన దినోత్సవం వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మ య్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్య మానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుందూరు జానారెడ్డి బుద్ధవనంలోని బుద్ధ చరిత వనములో ఉన్న బుద్ధపాదాల వద్ద స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సిద్ధార్థుని పాత్రధారి, రామచంద్ర పాత్రధారి బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్, వరల్డ్ బ్యాంక్ కన్సల్టెంట్ రవి బంకర్ లతో కలిసి పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించారు. అనంతరం చారుసిన్హా ఐపీఎస్ అధికారి బహుకరించిన బుద్ధగయ నుండి తెచ్చిన బోధి మొక్కను బుద్ధ వనములోని ధ్యానవనములో మాజీ మంత్రి జానారెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుందూరు, జయవీర్ రెడ్డి, మల్లేపల్లి లక్ష్మయ్య, బాలీవుడ్ నటులు గగన్ మాలిక్ లతో కలిసి నాటారు. అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించి బౌద్ధ సాంప్రదాయ చ్నాటింగ్ ( ప్రార్థన )చేశారు. అటు తర్వాత మహా స్తూపం లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ గౌతమ బుద్ధుని గొప్పతనాన్ని,అతని సాధారణ జీవితాన్ని, జ్ఞానోదయం పొందిన తర్వాత త్రీ శరణాలు, చతుర ఆర్య సత్యాలు, పంచశీల, అష్టాంగ మార్గం ద్వారా మన బుద్ధిని వికసింప చేసుకొని దమ్మ జీవితాన్ని గడుపుతూ సంఘజీవిగా సమానత్వ సంఘాన్ని నిర్మించాలని ఆకాం క్షించారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులకు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో పేరు పొందుతున్న బుద్ధవనాన్ని తెలంగాణ ప్రాంతం లోని నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేయటానికి కుందూరు జానారెడ్డి కృషియే కారణం అని గుర్తు చేశారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధవనంతో పాటు సాగర్ జలాశయంలో ఉన్న చాకలి గట్టును పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, దానితోపాటు సాగర్ జలాశయం లో ఐలాండ్ పైన 150 అడుగుల బౌద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ బాలీవుడ్ నటులు గగన్ మాలిక్ మాట్లాడుతూ బ్రాండ్ అంబాసిడర్ గా ప్రపంచ దేశాల బౌద్ధ కేంద్రాలతో బుద్ధ వనాన్ని సమన్వయం చేయడానికి కృషి చేస్తామన్నారు. వరల్డ్ బ్యాంకు కన్సల్టెంట్ రవి బంకర్ మాట్లాడుతూ నార్త్ ఇండియా నుండి బుద్ధవనానికి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రపంచస్థాయి బౌద్ధ కేంద్రాలను బుద్ధ వనములో నెలకొల్పడానికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి నజీష్,దైవజ్ఞ శర్మ, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య, ఎస్ పి ఎఫ్ ఎస్ ఐ రఘు, ఇంటలిజెన్స్ ఏఎస్ఐ వెంకటరెడ్డి, వెటర్నరీ డాక్టర్ కేశవ్ అజ్మీర, యోగ మాస్టర్ సైదయ్య, మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు, స్థానిక బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు బౌద్ధవానులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 10:*

దేవాలయాలు ఆద్మాత్మకతకు నిలయాలని ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియాలోని శ్రీ షిరిడి సాయి మందిరంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలలో పాల్గొని సాయిబాబాను దర్శించుకుని అక్కడ పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ హాలియాలో ఉన్న దేవాలయాలతో ప్రతి ఒక్కరిలో క్రమశిక్షణ అలవరుస్తుందని, వ్యక్తినిబద్ధతతో జీవించే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆలయ పాలకమండలి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిని, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించారు. అనంతరం శాలువాలు, మేమెంటోతో సన్మా నించారు. అంతకుముందు ఆలయంలో తెల్లవారుజామున కాగడ హారతి 108 కళాశాలలతో బాబాకి కలశాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం కోలాటాలు, డప్పులు, వాయిద్యాల నడుమ హాలియా పురవీధుల్లో స్వామివారి శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మండల అధ్యక్షుడు



కుందూరు వెంకటరెడ్డి, ఆలయ అధ్యక్షుడు తేలపోలు శేఖర్, కార్యదర్శి సక్రు నాయక్, కోశాధికారి శివకుమార్, ధర్మకర్త సుబ్బారావు, మిట్టపల్లి వాసులు, వెంపటి శ్రీనివాస్, ఆంగోత్ భగవాన్ నాయక్, కలసాని చంద్రశేఖర్, గౌని రాజా రమేష్ యాదవ్, వీరమల్ల శ్రీనివాస్, కాకునూరి చిన నారాయణ, చీదళ్ల లింగయ్య, పూజారులు మనోజ్ పాండే, మురళి, వెంకటాచార్యులు, భీష్మచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, జులై 10:** ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని బిసి, ఎస్సీ, ఎస్టి, జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో అనుముల మండలం తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 60 శాతం మంది విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్న వారు కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని ప్రైవేట్ స్కల్స్ బస్సులు వచ్చి ఏ విధంగా తీసుకువెళ్తున్నాయో ఆ విధంగా ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యార్థులను స్కూలుకు తీసుకువెళ్లాలి ఇలా చేస్తే దీని ద్వారా వారి సమయం వారి శక్తి వారి ప్రతిభ వృధా కాకుండా ఉంటుంది చదువు పైన మరింత శ్రద్ధ పెడతారు కాబట్టి ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి ప్రభుత్వ స్కూళ్లు మూతపడకుండా ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్లోనే చదువుకునే అవకాశం ఉంటుంది. త ద్వారా పేద , మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువ మంది చదువుకునే అవకాశం విద్యావ్యవస్థ కూడా మెరుగు పడుతుంది. కొంతమేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లు సరిగ్గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జే ఏ సి తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సాగర్ నియోజకవర్గ కో ఇంచార్జ్ మామిడి రవి, మండల నాయకులు గోవర్ధన్, లక్ష్మణ్, వంశీ , రాజు, నాగరాజు పాల్గొన్నారు.



## న్యూ విజన్ స్కూల్లో గురు పౌర్ణమి వేడుకలు

*ప్రభాతవార్త నకిరేకల్ జూలై 10*



వేదవ్యాసమహర్షి జయంతి గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక న్యూ విజన్ పాఠశాలలో గురు పౌర్ణమి వేడుకలు ఎˇ ఎ నˇ ం గా నిర్వహించడం జరిగింది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా నకిరేకల్ మండలం మాతృ శక్తి మండల అధ్యక్షురాలు బుద్ధ సత్యవతి, సభ్యులు స్వాతి పాల్గొని గురు పౌర్ణమి యొక్క విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు, అలాగే వేదాల విశిష్టత భారతీయ సంస్కృతి సాంప్ర దాయాల యొక్క గొప్ప తనాన్ని వివరించారు, ఈ సందర్భంగా జరిగిన గురు పౌర్ణమి వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కేతేపల్లి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ మృతి

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 10*



కేతేపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ పోస్ట్మాస్టర్ అలుగుబెల్లి యాదగిరి రెడ్డి తపాలా కార్యాలయానికి 30 సంవత్సరాలుగాఎనలేని సేవలందించిన వ్యక్తిగా గుర్తింపు పొందినారు, సంఘంలో పేరు ప్రఖ్యాతలు సాధించారు, గుండెపోటుతో అకాల మరణం చెందినాడు, వారి పార్థివ దేహానికి పూలమాలలు అర్పించిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, అనుబెల్లి చంద్రారెడ్డి బీరం జాన్ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి. రవీందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,జటంగి వెంకటనర్సయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ నకిరేకల్ డైరెక్టర్ భయ్యా ముత్తయ్య, తదితరులు నాయకులు మృతునికి నివాళులర్పించారు .

## ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడులు

రెండు దుకాణా లకు రూ. 2 వేల జరిమానా



**నల్లగొండ, ప్రభాతవార్త జులై 10:** నల్గొండ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై గురువారం మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. పట్టణంలోని ఆర్పీ రోడ్ లోని పలు చికెన్ సెంటర్ల తో పాటు కిరాణం దుకాణాలలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఆదేశాల మేరకు సహాయపు కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 120 మైక్రాలకు తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న రెండు దుకాణాలకు రూ. 2000 చొప్పున జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం రోజురోజు పర్యావరణాన్ని కలుషితం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాలకు పైబడిన ప్లాస్టిక్ నే వాడాలని సూచించారు. పట్టణంలో అన్ని దుకాణాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రైతు సమాజ నిర్మాణం కోసం సాగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు నంద్యాల ప్రదీప్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

వేగంగా ఢీకొట్టిన లారీ......!!

పట్టించుకోని జిఎంఆర్ సిబ్బంది పోలీస్ యంత్రాంగము...!!



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 10** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ జంక్షన్ లో రోడ్డు దాటుతుండగా వేగంగా ఢీ కొట్టిన లారీ సంఘటనలో వ్యక్తి దుర్మరణం చెందిన నకిరేకల్ మండలం చెందిన జిల్లా వెంకన్న తండ్రి నరసయ్య వయసు 46 సంవత్సరాలు అతను తన యొక్క ఏపీ 11y 9674 నెంబర్ గల స్పెండర్ బైక్ నెంబర్ 65 రోడ్డు దాటుతుండగా అదే సమయంలో హైదరాబాదు నుండి విజయవాడకు వైపు వస్తున్న టీఎస్ జీరో ఎయిట్ 47 నెంబర్ గల డ్రైవర్ ట్యాంకర్ ని అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి జిల్లా వెంకన్న టక్కరి ఇవ్వగా జిల్లా వెంకన్న శరీర భాగాలు ముక్కలు ఎక్కడికెక్కడికే చనిపోయాడు, గతంలో రోడ్డు ప్రమాదాలు యాక్సిడెంట్లు అయినా కూడా జిఎంఆర్ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని కొర్లపాడు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అండర్ పాసింగ్ ఏర్పాటు చేయమని పలుసార్లు హెచ్చరించినా కూడా జిఎంఆర్ సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు అండర్ పాసింగ్ వచ్చేంతవరకు పోరాటం చేస్తామని చెప్తున్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం, జూలై 10, ప్రభాతవార్త:*



నడిగూడెం మండల కేంద్రాన్ని కోదాడ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు వ్యాపిస్తాయని కావున ప్రతి ఒక్కరూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసు కోవాలని అన్నారు. ఖాళీ స్థలాలు, తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉన్నందున గ్రామపంచాయతీ వర్కర్లు స్ప్రే చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ చుట్టుపక్కల కొన్ని గృహాలను సందర్శిస్తూ ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసు కోవాలని, వాడి ఆపిన కూలర్లలో, కొబ్బరి బొండాలలో, కూలర్లలో, టైర్లలో ప్లాస్టిక్ డబ్బాలు, రోళ్లలో, గాబులలో నీరు ఎక్కువగా నిలిచి ఉంటుందని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు వ్యాపించ నున్నందున మూతలు పెట్టుకోవాలని, వాడని వస్తువులను గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ కు అందించాలని,ఆశాలు ప్రజలకు అవగాహన కల్పించేలా ఆశాలకు పలు సూచనలు చేశారు.ప్రతి మంగళవారం శుక్రవారం క్రమం తప్పకుండా గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్ళైన అయినా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఎస్సీ బాలుర హాస్టల్, బీ.సి బాలికల హాస్టల్ లలో దోమల నివారణకై ఆల్ఫా సైపర్ మెత్రిన్ పిచికారీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత రాధ, ఆశాలు సునిత, శ్రీ లక్ష్మీ,లక్ష్మీ,,కస్తూర్బా బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ నాగరాజు, వర్కర్స్ శ్రీను, మాధవి, గ్రామ పంచాయతీ సిబ్బంది వెంకన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ, జులై 10, ప్రభాతవార్త:*



ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూకుంట్ల లాలు అన్నారూ. ప్రమాదంలో గాయపడిన కోదాడకు చెందిన ఫోటోగ్రాఫర్లకు గురువారం ఆయన కుటుంబ భరోసా చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఫోటో గ్రాఫర్ లు ఒక యూనిటీగా ఏర్పడి,ఎవరైనా మరణించిన గాని లేదా ప్రమాదంలో గాయాలైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో కుటుంబ భరోసా అనే ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 138 మందికి ఆర్థిక సాయం అందించడం జరిగింది.ప్రమాదానికి గురై గాయాలైన ఎంతోమందికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందన్నారు.అందులో భాగంగానే పది రూపాయల కుటుంబ భరోసా సభ్యులుగా ఉండి ప్రమాదానికి గురై గాయాలైన కోదాడ మండల ఫోటోగ్రాఫర్ లు శ్యామల సైదులు, పులి సైదులు, రాజేష్ లకు, కుటుంబ భరోసా ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వంఫోటోగ్రాఫర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలి. ఫోటోగ్రాఫర్లకు సంబంధించిన ఫోటో కెమెరాలు వీడియో కెమెరాలు సబ్సిడీపై అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, కుటుంబ భరోసా ఇంచార్జ్ గొట్టం రవి, కోదాడ మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి చేపూరి లక్ష్మణ్ బాబు స్టూడియో సురేష్, హుజూర్ నగర్ మండల అధ్యక్షులు హరి వర్మ స్టూడియో వీరబాబు, హమద్, నాగరాజు, సైదాచారి, విష్ణు, నరసింహారావు, వీరన్న, సైదా, రమేష్ , నాగరాజు, నరేష్, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## హైకోర్టు ఇచ్చిన గడువుకు ముందే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా



**మునగాల జులై 10 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను 2025 సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలన్న తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఈ తీర్పు బీసీ రిజ ర్వేషన్ల పెంపునకు ఎటువంటి అడ్డంకి కాదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వే షన్ లను 42!! పెంచడానికి నెల రోజుల సమయం సరిపోతుందని, బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచకుండా ఎన్నికలకు వెళితే బీసీలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని తెలిపారు.పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారనీ ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారంస్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తు న్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ, 7374వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగం లోని ఆర్టికల్ 243డి6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిందన్నారు. ఇప్పటికైనా బీసీల విషయంలో రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో రేపటి నుండే రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ మొదలు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**నడిగూడెం, జూలై 10, ప్రభాతవార్త:** నడిగూడెం షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబా వారికి పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు అలంకరణ సాయి సత్సంగం గురువులకు సన్మానం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



కేఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధాన ఆచార్యులు అరవపల్లి శంకర్ ,పందిరి వెంకటరెడ్డి రానబోతు రాపి రెడ్డి ,సునీత , పసుపులేటి బిక్షమయ్యలను ఈ సందర్భంగా సత్కరించారు. సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ,ఎం . రమణ రావు,మహేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మందిర పూజారి రాజశేఖర్ శర్మ భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా సాయిబాబా పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను కన్నుల విందుల తిలకించి భగవంతుడు కృపకు పాత్రులు అయ్యారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**మునగాల జులై 10 ప్రభాతవార్త** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రం లో పీఎస్ లెవెల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు 100 నంబర్స్ గుర్తించడం వాటిను ఉపయోగించి కొన్ని సంఖ్యలను రాయడం కూడికలను చేయగలిగే సామర్థ్యాలను నేర్పించాలని తెలియజేశారు. మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు ధారాళంగా చదవడం చూడకుండా రాయడం చతుర్విధ ప్రక్రియలను చేయగలిగే సామర్థ్యాలను ఆగస్టు 15 వరకు సంపూర్ణంగా ప్రతి విద్యార్థికి వచ్చేలాగా బోధన చేయాలని తెలిపారు.ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యా సామర్థ్యాల అంచనాతో విద్యార్థులను గ్రూపు లుగా చేసి మంచి ఫలితాలను సాధించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంశెట్టి. శ్రీరాములు నేలమర్రి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు రవికుమార్, ముకుందాపురం కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు రాముర్మార్తి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## వ్యవసాయ పనులకు విస్తరింప చేయాలి

*నడిగూడెం, జూలై 10, ప్రభాతవార్త:*



యూపీఏ వన్ ప్రభుత్వంలో, వామపక్షాలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని, కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని, దీనికి వ్యతిరేకంగా రైతాంగాన్ని, కూలీలను సమీకరించి సమరశీల పోరాటాల నిర్వహించ నున్నట్లు రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు తెలిపారు. ఉపాధి హామీ పనులతో చేపట్టిన పంట కాలువలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు విస్తరించి దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని కాపాడాలని, సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు పరిశ్రమ హోదా కల్పించి, ఎన్నికలకు ముందు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీల మేరకు రుణ విముక్తులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

*నడిగూడెం, జూలై 10, ప్రభాతవార్త:*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారము ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్ధన్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదవడం, రాయడంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఆగస్టు 15 నాటికి విద్యార్థులంతా ధారాళంగా చదివేలా చూడాలన్నారు. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. బోధనలో అనుసరించాల్సిన పద్ధతులను తెలియజేశారు. సెక్టోరియల్ అధికారి శ్రావణ్ కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార కిట్టు పంపిణీ

*నడిగూడెం, జూలై 10, ప్రభాతవార్త:*

మండలంలోని రామాపురంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మంజూరైన పౌష్టికాహార కిట్టును రామాపురం,మాజీ సర్పంచ్, నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అలవాల రామారావు , సింగల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి గురువారం పంపిణీ చేశారు. పౌష్టికాహార కిట్టును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ పప్పుల అన్నపూర్ణ, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి,పాల్గొన్నారు.



## మహిళ కూలీలకు వర్షాకాలపు కవర్ల పంపిణీ

బీబీనగర్, జూలై 10 ప్రభాతవార్త:

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మహిళ కూలీలు వర్షానికి తడుస్తూ పనిచేస్తున్న పరిస్థితిని చూసి మనసు చెల్లించిన పాల భాస్కర్ గాయపాక తన తండ్రి దివంగత గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థం మహిళా రైతు కూలీలకు గురువారం వర్షానికి తడవకుండా కవర్ల ను ఉచితంగా తన సొంత నిధులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాయపాక పాల భాస్కర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా తాను మహిళా రైతుకు వర్షం నుండి ఇబ్బంది పడకుండా కవర్ల ను పంపిణీ చేసినట్లు తెలిపారు. తాను సామాన్య కుటుంబంలో పుట్టినప్పటికిని తనకు తోచిన విధంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో నిరుపేద



కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నానని, సామాజిక సేవ చేయడానికి భగవంతుడి ఆశీస్సులతోపాటు గ్రామస్తుల ఆశీస్సులు తనపై ఉండాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గాయపాక పాల భాస్కర్ తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలి

బీబీనగర్, జులై 10 ప్రభాతవార్త



:మండల కేంద్రంలో ఈ నెల 23 24 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ్మా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బ్రాహ్మణ పెల్లి రోడ్డు చౌరస్తాలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండమడుగు నరసింహ్మా మాట్లాడుతూ అట్టడుగు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని, భూమి పంచాలని జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షి ంచాలని, నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తు వ్యవసాయ కార్మికులకు, పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘం అని అన్నారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యల పైన పోరాటాలను రూపొందించడానికి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో చర్చించి ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా భారత వ్యవసాయ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కందాడి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల నాయకులు చింతల సుబ్బారెడ్డి ఓవల్ దాస్ సతీష్, నోముల బస్వారెడ్డి, నోముల ఎల్లారెడ్డి, భానోత్ శంకర్, మంచాల స్వరూప, రుక్మిణి, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భువనగిరి రూరల్ జూలై 10 ప్రభాతవార్త



:భువనగిరి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు గురువారం పలు వార్డులలో పర్యటించి హెచ్ఎండీఏ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వార్డుల వారీగా .9వ వార్డు సింగన్న గూడెంలో మంజూరైన 50లక్షలతో,10,26 వార్డు బహార్ పేట, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో 50లక్షలతో,8వ వార్డులో 27.5 లక్షలతో,28వ వార్డులో మంజూరైన 10.5 లక్షలతో సిసి డ్రెయిన్స్ పనులకు,12వ వార్డులో మంజూరైన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, గ్రేవ్ యార్డ్ పనులకు 81.37 లక్షల తో,27,29,30, 33 వ మెయిన్ రోడ్డు ఫుట్ పాత్ కు 1కోటి 59 లక్షలతో,1, 15వ వార్డు అర్బన్ కాలనీ మెయిన్ రోడ్డు ఫుట్ పాత్ కు 60 లక్షల రూపాయలతో శంకుస్తాపనలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


## సమాజ శ్రేయస్సులో విద్యార్థులను భాగస్వాములను చేయడమే లక్ష్యం

బీబీనగర్, జూలై 10 ప్రభాతవార్త:




కేబినెట్ విధానం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, సమాజ శ్రేయస్సులో భాగస్వాములను చేయడమే ప్రధాన లక్ష ్యమని కిడ్స్ కింగ్ డమ్ పాఠశాల కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ పాఠశాలలో గురువారం కేబినెట్ విధానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కేబినెట్ విధానాన్ని గత 20 సంవత్సరాల క్రితం పాఠశాలలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ విధానంలో పాల్గొన్న విద్యార్థులు సమాజంలో ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. సీఐ యం. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మనము ఏదైనా సాధించాలంటే దానికి విద్య మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్సై ఎన్. రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు. మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోనే క్యాబినెట్ విధానాన్ని ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. భువనగిరి మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక అంశాలపై దృష్టి సారించి వాటిని అవగాహన చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ నాగలక్షి ్మ, పాఠశాల ప్రిన్సిపల్ బి. ఎస్. కే. రాజు, ఎం. బాలమణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కేబినెట్ లో విద్యార్థులు సిహెచ్ నాని, పి. సాత్విక రెడ్డి, పి. రామ్ చరణ్ రెడ్డి, ఎన్. లాస్య, పి. అక్షి త్, సిహెచ్. అక్షి త లు ఎన్నుకోబడినారు.

## భువనగిరి వార్త



## విద్యుత్ సరఫరా నిలిపివేత

అడ్డగూడూరు, జూలై 10 ప్రభాతవార్త:

బుజిలాపురంలోని 132/33 కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా అడ్డగూడూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఉమా తెలియజేశారు.

## ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

రామన్నపేట, జూలై 10 ప్రభాతవార్త



ఈ నెల 14 నుంచి చేపట్టనున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టిజన్ కార్మికులు బత్తిని కర్ణ, చిన్నారావు, గోలి కృష్ణ, కిషన్, ఎండి. ఆస్లామ్, ఆర్షద్ బెగ్ లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లో సమ్మె గోడపత్రికను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఒకే వ్యవస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని, స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దు చేసి వెంటనే ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిజన్ అని ఓ ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచి పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్టిజన్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్లతో సంబంధం లేకుండా సమ్మెలో ప్రతీ ఒక్క ఆర్టిజన్ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## న్యాయమూర్తి రామకృష్ణారెడ్డిని యువతరం ఆదర్శంగా తీసుకోవాలి



బీబీనగర్, జూలై 10 ప్రభాతవార్త:

హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వాటికి రామకృష్ణారెడ్డిని గురువారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ వార్డు సభ్యులు చింతల సుదర్శన్ రెడ్డి తో పాటు పలువులు నాయకులు గురువారం కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువతరానికి న్యాయమూర్తి రామకృష్ణారెడ్డి ఆదర్శంగా నిలిచారని అన్నారు. కొండమడుగు గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన వాటికి రామకృష్ణారెడ్డి హైకోర్టు న్యాయమూర్తిగా నియామకం కావడం పట్ల గ్రామస్తులు ఎంతగానో సంతోషపడుతున్నట్లు తెలిపారు. నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన న్యాయమూర్తి వాకిటి రామకృష్ణారెడ్డి ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగుజాడలోన యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కనకబోయిన గోపాల్ ముదిరాజ్, నాయకులు తూపల్లి సుబ్బిరామరెడ్డి, కనక బోయిన నవీన్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యానవన సాగు బలోపేతంకోసం మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్

**కొండమల్లేపల్లి,10జూలై,ప్రభాతవార్త:**
ఉద్యాయనవన సాగును బలోపేతం చేయడానికి మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్య క్రమాన్ని గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ నేతృత్వంలో మండలంలోని కొండమల్లేపల్లి గ్రామంలోని నాయిని జమున మాధవరెడ్డికి చెందిన 16ఎకరాల వ్యవసాయక్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమశాఖ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి, దేవరకొండ మార్కెట్‌కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ ఎంపిపి రేఖా శ్రీధర్‌రెడ్డిలతో కలసి ఎకరానికి 57 మొక్కల చొప్పున 16 ఎకరాలలో ఈ మొక్కలు నాటే కార్య క్రమాన్ని కొనసాగించారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ అతి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆయిల్‌పామ్‌వంటి వాణిజ్య పంటలను సాగుచేసు కోవాలని సూచించారు. వరి పంటలకు ప్రత్యా మ్నాయంగా మూడురెట్లు అధిక దిగుబడి, ఆదాయాన్ని అందిస్తుందని, సులభతర వార్షిక వాణిజ్యపంటఅని తెలిపారు. మొక్క ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఎకరానికి 10నుండి 12 టన్నుల దిగుబడితోపాటు లక్ష 20వేలనుండి 50వేల రూపాయల నికర ఆదాయం పొందవచ్చని వివరించారు. జిల్లా ఉద్యానవన అధికారి మాట్లాడుతూ నూనె ఉత్పత్తి డిమాండ్‌కు తగినంత లేనందన విదేశాలనుండి దిగుమతి చేసుకోవడం జరుగుతుందని తద్వారా లక్షల కోట్ల రూపాయలు విదేశీమారక ద్రవ్యాన్ని మనదేశం ఖర్చుపెడుతుందని, మన రాష్ట్రంలో వంటనూనెల స్వయం సమృద్ధి జాతీయ ఆయిల్‌పామ్ మిషన్‌ద్వారా ఆయిల్‌పామ్ పంట సాగును ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ పంటకు జంతువుల, దొంగల బెడదగానీ ఎటు వంటిది ఉండదని, ఈ పంట వేసిన రైతు ప్రతినెల ఆదాయాన్ని తీసుకునే సౌకర్యం ఉందన్నారు. ఇతర పంటలతో పోల్చితే ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలను తట్టుకునే శక్తి ఎక్కువగా ఉంటుందని, బహుళ ప్రయోజనాలు పొందగలిగే అవకాశం ఉన్న ఏకైక పంటఅని ,ఈ పంట 3వ సంవతత్సరం నుంచి అంతర్గత పంటగా కోకో, వక్క, మిరియాలు, తమలపాకు,

హెలికానియూమ్స్. రెడ్ జింజర్ పంటలతో అదనపు ఆదాయానికి వెసులుబాటు ఉంటుందని అన్నారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకంకింద ఈ పంటసాగుకు వందశాతం రాయితీతో మొక్కలు సరఫరా చేస్తూ ,మొక్కలకు నీరు అందించే డ్రిప్ పరికరాలకు కూడా రాయితీ అందిస్తుందని, మొదటి 4సంవత్స రాలకి ఎకరానికి 4200చొప్పున నగదుబదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉద్యాన అధికారి శరవినాయక్, పతంజలి ఫుడ్స్ జిల్లాఅసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామకృష్ణయ జనరల్ మేనేజర్ యాదగిరి, మధు సూదన్‌రెడ్డి, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధులు భార్గవ్‌రెడ్డి, రవి, సైదులు, కృష్ణ, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ జిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్‌రెడ్డి, తేర సత్యనారాయణరెడ్డి, వంగాల ప్రతాప్‌రెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, పసునూరి యుగంధర్‌రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కుంభం శ్రీనివాస్‌గౌడ్, గంధం సురేష్, నజీర్ మౌలానా, నీలం శ్రీనివాస్, ఎంఏ ఖైజర్‌ఖాన్, కోట్ల జగదీష్, రైతులుమాధవరెడ్డి,, మారం, విష్ణువర్ధన్‌రెడ్డి, సక్రునాయక్ వ్యవసాయ శాఖ, ఆర్టికల్చర్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు ,పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయం

**చింతపల్లి,10జూలై,ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలు, విద్యారంగ పరింక్షణ తెలంగాణప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం ధ్యేయమని సోనగంటి వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉపాద్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తపస్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉపాద్యాయుల సమస్యలపై అవగాహన ఉన్నఏకైక సంఘం అని తెలిపారు. ప్రభుత్వ అడ్డగోలు నిర్ణయాలతో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో పడిందని, చైతన్యం కలిగిన ఉపాద్యాయులుగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పలు పాఠశాలలో తపస్ కార్యకర్తల సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన లభించిందని అన్నారు. పిఆర్‌టియు మాజీ అద్యక్షుడు గోలి సుధీర్, జగ్‌రామ్ సభ్యత్వం తీసుకొని తపస్‌లో చేరడం జరిగిందన్నారు. తపస్ ఉపాద్యా యుల సమస్యల పరిష్కారంకోసం పోరాడుతూనే, చింతపల్లి మండలంలో మూసివేసిన పాఠశాలలను తెరిపించడమే ల్యోంగా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తుందని పేర్కొన్నారు. పేదలకు విద్యాబుధ్ధులు నేర్పి భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే లక్ష్యంగా తెలంగాణ ప్రాంతీయ ఉపాద్యాయ సంఘం పని చేయాలని కోరారు. సభ్యత్వ నమోదులో తపస్ కర్యాదర్శి కిరణ్, జిల్లా నాయకలు కల్లాల సంతోష్‌రెడ్డి, నేలంటి వెంకటేశ్వర్లు, వెంకట్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో న్యూట్రీ గార్డెన్ , ఇంకుడు గుంతల పరిశీలన

**చింతపల్లి,10జూలై,ప్రభాతవార్త:**




వర్షపు నీటి సంరక్షణ, భూగర్భజలాల పెంపును ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఎంపిడివో సుజాత అన్నారు. భూగర్భజలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎతగానో దోహదపడతాయని ఆమె సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఇంకుడుగుంతల, న్యూట్రీగార్డెన్ నిర్మాణ పనులను ఎంపిడివో పరిశీలించారు. పనులు వేగవంతంగా నాణ్యతతో చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో న్యూట్రీషన్ గార్డెన్‌ల ఏర్పాటుతో విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించడంతోపాటు పర్యావరణంపై పరిజ్ఞానాన్ని పెంపొందించవచ్చన్నారు. పర్యావరణ సమస్యలు, సేంద్రీయ పద్ధతులపై అవగాహన కల్పించవచ్చన్నారు. వారివెంట మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, ఏపిఒ శౌరిరెడ్డి, హెడ్మాస్టర్ పద్మాచారి, ఫీల్డ్ అసిస్టెంవట్ యాదయ్య, తస్లీమ్ ఉన్నారు.

# సాయిసన్నిధిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**చింతపల్లి,10జూలై,ప్రభాతవార్త:**
చింతపల్లి మండల కేంద్రలోని శిరిడి సాయినాథుని దేవాలయంలో గురుపూర్ణిమ సందర్భంగా గురువారం భక్తులతో కిటకిటలతాడింది. సాయిసన్నిధి దేవాలయం హైద్రాబాద్, నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారి పక్కనే ఉండటంతో తెలంగాణ రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిద జిల్లాలకు చెందిన భక్తులు సాయినాథుని వేల సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. గురుపూర్ణిమ సందర్భంగా ఆలయంలో కోటి పుష్పార్చన కనుల పండగగా కొనసాగింది. కోటి మల్లేపూలతో, సాయినాధునికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. వివిద ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, కొడగండ రమాచరణ్ చాముండేశ్వరి పీఠాధిపతి పాల్గొని ప్రత్యేక పూజలు సాయినాధునికి నిర్వహించారు. చింతపల్లి ఎక్స్ రోడ్‌నుండి సాయి దేవాలయం వరకు మహిళలు కోలాట బృందాలతో భక్తి పాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ, కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.



# మునుగోడు వార్త



# ఘనంగా గురుపౌర్ణమి

**చండూరు,10జూలై,ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ 2వ వార్డులోగల షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సాయి దివ్యలీలలపై భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు వివరించారు. భజనపరులు గురుపౌర్ణమి సందర్భంగా కీర్తనలు ,భజనలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పున్న వేణు, శీను, మాజీ ఎంపిపి తోకల వెంకన్న, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, సోమ ప్రవీణ్, తాడిశెట్టి వెంకన్న, కేసాని కరుణాకర్ రెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, సామ రఘుమారెడ్డి, రామస్వామి, వెంకన్న, జానయ్య, భజన బృందం, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవం చేసిన కాంగ్రెస్ నాయకులు

**చండూరు,10జూలై,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో గల సర్ధార్‌పటేల్ కాలనీ, అయ్యప్ప నగర్‌లో లోవోల్టేజ్ సమస్యతో గత 5సంవత్సరాలుగా బాధపడుతున్న కాలనీవాసుల సమస్య నేడు తీరింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో హైద్రాబాద్ రోడ్డులో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్‌లు కలిమికొండ పారిజాత జనార్ధన్, నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, పార్టీ నాయ కులు కల్లెట్ల మారయ్య, గండూరి జనార్ధన్, ఇరిగి వెంకటేశం, పన్నాల లింగయ్య, గజ్జల కృష్ణారెడ్డి, సయ్యద్ జావిద్, షరీఫ్, పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**గట్టుప్పల్,10జూలై,ప్రభాతవార్త:**



గట్టుప్పల మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్‌నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యేకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నామని జగన్నాథం, సామల యాదయ్య, మోదుగు బాలరెడ్డి, నామని బుచ్చయ్య, భీమగాని మల్లేశం, మొహమ్మద్ అబ్బాస్, పగిళ్ల శంకరయ్య, ఇంగిలి యాదయ్య, ధర్మనాయక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గురువు చూపిన మార్గం జీవిత విజయానికి దారి చూపుతుంది

### తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్, జూలై 10, ప్రభాతవార్త.:** జీవిత మార్గాన్ని వెలిగించే వారు గురువులు, నన్ను నేను తెలుసుకునేలా చేసినవారు నా గురువులు, వారు చూపిన బాటే నన్ను ఈస్థితికి చేర్చింది అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని ఉరుమడ్లలో గురువారం ఆయన నివాసంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఆయనను గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ గౌరవం నాది కాదు అని.. ఇది నన్ను మలిచిన నా ఊరికి, నా గురువులకు, నా జ్ఞాపకాలకు అంకితం అని పేర్కొన్నారు. గురువు చూపిన మార్గంలో నడిచిన ప్రతి విద్యార్థి విజేతవుతాడని, గురువుల ఆశీర్వాదంతోనే సమాజం శాంతితో ముందుకు సాగుతుందన్నారు. ప్రతితరం గురువులను గౌరవించాల్సిన అవసరముందని, విద్యతోనే సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. గురువుల వెలుగే దేశం యొక్క భవితవ్యానికి మార్గదర్శనమని



చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, మర్రి రమేష్, గుత్తా రవీందర్ రెడ్డి, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ గౌడ్, మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, గంగాపురం వెంకన్న గౌడ్, జన్నపాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.




# బిహారి గ్యాంగ్ ఇసుక దందా

### రైస్ మిల్లును అడ్డగా ఏర్పరచుకొని పశువుల దానాల్లో కల్తీ దందా



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 10** కేతేపల్లి లో జోరుగా సాగుతున్న పశువులు కోళ్ల దాన ముడి సరుకుల కల్తీ కాదేది అనర్హం అన్న చందంగా మండల కేంద్రంలో పశువులు దనాకు వినియోగించే ముడి సరుకుల్లో కల్తీ జోరుగా సాగుతుంది, ఎలాంటి అనుమతులు లేకుండా 65వ నెంబరు జాతీయ రహదారి వెంట పోలీస్ స్టేషన్కు సమీపంలో సాగుతున్న ఈ కల్తీ దందా అధికారులకు కంటపడకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ కల్తీ వ్యవహారం పూర్వాపరాల్లోకి వెళితే,మండలంలో 65వ నెంబరు జాతీయ రహదారి వెంట గల ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఒకరు సమీపంలోని మండల కేంద్రం కేతేపల్లి లో మూలన పడిన ఓ రైస్ మిల్లు షెడ్డును గత రెండేళ్ల క్రితం అద్దెకు తీసుకున్నాడు. తొలుత వానాకాలం యాసంగి సీజన్లో ఇతర ప్రాంతాల రైతుల వద్ద తడిసి, మక్కిన,ధాన్యాన్ని మార్కెట్ ధర కన్నా తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆరబెట్టి దాన్ని మిల్లుకు తరలించి తవుడు, నూకలు, పరం, చేయించి పశువులు కోళ్ల దాన తయారీదారులకు విక్రయిస్తుండేవాడు, ఈ క్రమంలో దానా తయారీదారులతో ఏర్పడిన పరిచయంతో వివిధ రైసుమిల్లుల వద్ద తవుడు, చీరు, బియ్యం, పరం, నూకలు, కొనుగోలు చేసి మిల్లు షెడ్యూల్లో నిల్వ చేయడం వీటిల్లో కీసర ప్రాంతం నుంచి తెప్పించిన సన్నని ఇసుకను కలిపి రాత్రికి రాత్రి బస్తాల్లో నింపి పశువులు కోళ్ల దానా తయారీదారులకు తన సొంత వాహనాల్లో రవాణా చేసుకుంటారు,ఇసుక కలిపిన ఈ దానా తినే పాడి గేదలు, ఆవులు,ఇతర పశువులు కోళ్ల దానాలోని ఇసుక అరగక తీవ్రమైన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది, ఈతంగమంతా జరిగేటప్పుడు సదరు మధ్యవర్తి బిహారీ గ్యాంగ్ తో ఆ పరిసరాల్లో ఉండదు, వ్యవహారమంతా ఇతర రాష్ట్రాలకు చెందిన గుమస్తాలు కార్మికులే చూసుకుంటారు,ఏడాదిగా ఈ అక్రమ వ్యవహారం నిర్వహిస్తున్న సదరు మధ్యవర్తి కనీసం గ్రామపంచాయతీ అనుమతి సైతం తీసుకోకపోవడం గమనార్హం. గ్రామంలో ఏ చిన్న వ్యాపారం నిర్వహించిన విధిగా వ్యాపార లైసెన్సు తీసుకోవాలని చెప్పే గ్రామపంచాయతీ అధికారులు ఏకంగా ఓ రైస్ మిల్లు షెడ్యూల్లో ఇంత పెద్ద దందా సాగుతున్న పట్టించుకోకపోవడంలోని ఆంతర్యం ఏమిటి అనేది ప్రశ్నార్థకంగా మారింది, హైవే వెంటా రాత్రి వేళల్లో ఏడాది నుంచి ఈ దండ నిరాటంకంగా సాగుతున్న అధికారుల కంటికి కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. అధికారులకు తక్షణమే స్పందించి కల్తీ దందాను అరికట్టాలని కాలనీవాసులు చెప్తున్నారు.

# జ్ఞాన జ్యోతిని వెలిగించే వారు గురువులు

### - విద్యాకమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్



**చిట్యాల రూరల్, జూలై 10, ప్రభాతవార్త :** జ్ఞాన జ్యోతిని వెలిగించి విద్యార్థులను ప్రగతిపథంలో నడిపించేవాడే గురువు అని, అలాంటి గురువులను ఆరాధించడానికే గురుపౌర్ణమి జరుపుకుంటారని విద్యా కమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ లో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి మాట్లాడారు. గురువు ఆశీస్సులు విద్యార్థుల జీవితానికి దీపస్తంభంలాంటివని, వారి మార్గదర్శకత్వం లేకుండా విజయ మార్గం అసాధ్యం అన్నారు. మొక్కై వంగనిది మ్రానై వంగునా అనే శ్లోకాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని, చిన్నప్పటినుంచే మంచి అలవాట్లు పెంపొందించుకుని చెడు వ్యసనాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, విశ్రాంత హెచ్ఎం తాటి చంద్రమోళి, గ్రామ పెద్దలు గుండెబోయిన నరసింహ, ఏర్పుల వెంకటేశం, ఉపాధ్యాయులు యుగేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, కైలాసం, బ్రహ్మయ్య, యశోదర, విజయలక్ష్మి, యాదగిరి రెడ్డి, సంతోష్, వెంకటేశం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరిపడ యూరియాను అందుబాటులో ఉంచాలి



**చిట్యాల, జులై 10, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, అరూరి శ్రీను లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చిట్యాల మండల రెవెన్యూ తహశీల్దార్ కృష్ణా నాయక్ ను గురువారం నాడు కలిసి వినతిపత్రం అందజేశారు. రైతులకు యూరియా అందుబాటులో లేక పోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు నెలికంటి నర్సింహా, పంది నరేష్, దేశబోయిన నర్సింహా, నాతి వెంకట్రామయ్య, రూపని ఇద్దయ్య, చిరబొయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణదాతలు పౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ప్రభాతవార్త నకిరేకల్ జూలై10** సూర్యాపేజిల్లా ఆత్మకూరు యస్ మండలం గట్టికల్ గ్రామం నీరు పేద కుటుంబానికి చెందిన మేరాపాక లక్షి ్మ గత 3 సం.క్రితం క్యాన్సర్ తో మరణించగా, ఇప్పుడు తండ్రి రాములు గత 5 రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో మరణించగా తమ ఇద్దరు కుమారులు (శివ 9 సం., సాయి 5 సం. అనాథలు అయ్యారు, ఈ పరిస్థితిలో అయిన వారు అక్కున చేర్చుకోకపోయిన, అన్ని తానే అయి కులాలకు అతీతంగా మానవతా దృక్పథంతో స్పందించి రాచకొండ రమేష్ గారు కన్న తండ్రిలాగా అక్కున చేర్చుకుని అలాన పాలన చూస్తూ మానవత్వం ఇంకా బ్రతికే ఉంది అని నిరూపిస్తున్నారు, మిత్రుడు రక్ష ఫౌండేషన్ మురళి ద్వారా విషయం తెలుసుకున్న ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్ మంచి మనసుతో స్పందించి, ఆత్మకూరు యస్ ఐ. శ్రీకాంత్ చేతుల మీదుగా 3 నెలలకి సరిపడ నిత్యావసర సరుకులు, 5000/ రూపాయలు ఆర్థిక సహాయం,అలాగే నా మిత్రుడు నెమ్మాది రమేష్ ఇద్దరి పిల్లలకు రెండు జతల బట్టలు పంపిణీ అలాగే పుట్ట వెంకటేష్ తరుపున 1000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ గొప్ప కార్యక్రమంలో అడిగిన వెంటనే కాదనకుండా సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ,ఈ కార్యక్రమంలో ఆత్మకూరు యస్ శ్రీకాంత్ ,ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్,జానకిరాములు,వెంకటేష్ పాత్రికేయ మిత్రులు సైదులు, రాజ్ కుమార్,ఉపేందర్,కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన గురువుకు గురు వందనం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జూలై 10** తాము ఎంత ఎత్తుకు ఎదిగిన తమ ఎదుగుదలకు కారణమైన గురువును సత్కరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అటువంటి తమ గురువును గురు పౌర్ణమి వంటి మహోత్తరమైన రోజున సత్కరించి గురు వందనం చేశారు మాంద్ర ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు ఉత్తర పల్లి నరసింహ చార్యులు . గురువారంనాడు గురుపౌర్ణమి వ్యాస మహర్షి జన్మించిన రోజున గురుపౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గుండె పూడి జానకి రామ శర్మ ప్రియ శిష్యుడు సహాయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహ చార్యులు తన గురువు దంపతులు లైన గుండె పూడి జానకి రామశర్మ సంధ్య రాణి దంపతులకు గంధ పుష్పాలతో పాదాలు కడిగి నూతన పట్టు వస్త్రాలు అందించి గురువందనం చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా జానకిరామ శర్మ మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా గురు గారి ఆశీర్వాదం తీసుకోవాలి వారి అనుగ్రహ ఉండాలి, మనకు జ్ఞాన్నాని ప్రసారించి మననిమంచి మార్గంలో నడిపించే వారు గురువులు అని అన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**డిండి, జూలై 10, ప్రభాతవార్త,** అజ్ఞానం అనే అంధకారం నుండి జ్ఞానం అనే వెలుగు మార్గములో నడిపించడానికి గురువు మనకు బోధించి అజ్ఞానాన్ని దూరం చేసే రోజే గురుపౌర్ణమి అని, గురు పౌర్ణమి సందర్భంగా డిండి మండల కేంద్రం లో బీజేపీ ఆధ్వర్యంలో భగవత్ గీతా పారాయణ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఎ.టీ. కృష్ణ మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మంలో గురువుకు, గురు పరంపరకు ఎంతో ప్రాధాన్యం ఉందని, లౌకిక, అ లౌకిక విషయాలపై అవగాహన కల్పిస్తూ జీవితంలోని ప్రతి దశను ఎలా తీర్చిదిద్దుకోవాలో బోధిస్తూ మార్గదర్శనం చేసే గురువులను దైవ సమానులుగా భావించే సంస్కృతి మనదన్నారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును చూపిస్తూ మార్గదర్శనం చేసే గురువులను సదా గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా బికుమాండ్ల చిన్న ఈశ్వ రయ్య, హనుమాండ్ల



కేశవులు, కాసం రామస్వామీ, మురళీ, ఎలకుర్తి వేణు గోపాల్, ఎలకుర్తి రమేష్ లను సన్మాణించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డిండి మండల అధ్యక్షులు సింకారు సైదా, జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్, నోముల సాయి తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి

*నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 10 :* 42!! బి సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ డిమాండ్ చేశారు. గురువారం నల్గొండలోని క్లాక్ టవర్ వద్ద బీసీజేఏసీ, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులతో కలిసి ఈ నెల 15న హైదరాబాదులో నిర్వహించే బీసీల మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. 10 వ తేదీన జరిగే క్యాబినేట్ సమావేశంలో ఎన్నికల ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్ స్థానిక సంస్థల ఎన్నికలలో 42!! బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీ సీ ఓటర్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తుందన్నారు. పార్టీ పరంగా ఇస్తమని చెప్పడం బీ సీ ల ను మోసం చేయడమే కాబట్టి 42!! రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42!!శాతం బీ.సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని, బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలని మాట తప్పి ఎన్నికలు జీఓల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి



గురికాక తప్పదని హెచ్చరించారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో 42!! బీసీలకుఅవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయని పక్షాన పార్టీలకు అతీతంగా రాష్ట్రం లోని బిసి సామాజిక ప్రజాప్రతినిధుల తో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 వ తేది న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలు వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాష్ట్రం లోని అన్ని రాజకయ పార్టీలు, అన్ని సంఘాలు పెద్ద యెత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు




## నేరాల నియంత్రణలో భాగస్వాములవ్వాలి

**సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి ..**

**తప్పించుకుంటామని తప్పుచేస్తే జైలు జీవితం తప్పదు..**

**నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు హెచ్చరిక**



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 10 :** నేరాలను నియంత్రించడంలో ప్రజలంతా భాగస్వాములవ్వాలని నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు అన్నారు. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి బుధవారం ఆయన మాట్లాడుతూ నల్లగొండ మండల పరిధిలోని బిల్డింగ్ లు, షాపింగ్ కాంప్లెక్స్ లు, దుకాణాల్లో, రద్దీ ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలని అన్నారు. ఇందులో స్వచ్ఛంద సంస్థలు, గ్రామపెద్దలు భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి సులభతరం అవుతుందని చెప్పారు. కొత్తవ్యక్తులు, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కు కానీ, నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670177కు కానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. తప్పించుకోవచ్చనే అపోహలతో నేరాలు చేస్తే ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానంతో వెంటనే దొరికిపోతారని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, కఠిన శిక్షలు అమలు చేసి జైలుకు పంపుతారని హెచ్చరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుచేసుకోవడానికి యువత ముందుకు రావాలని, ప్రతి గ్రామంలోని యువత ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# అత్యంత అరుదైన జబ్బు ప్రాణాపాయ స్థితి..

**చికిత్సతో రోగి ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోదా హాస్పిటల్స్ వైద్య బృందం..**

**72 గంటల్లోనే కోలుకున్న మహిళ**



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 10 :** తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో రక్తనాళాలకు సంబంధించిన అనారోగ్యంపై చాలా తక్కువ అవగాహన ఉందని, ఓ మహిళ కు అత్యంత అరుదైన ప్రాణాలు నిలబెట్టడం జరిగిందనీ డా. రంజిత్ కుమార్ ఆనందసు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రంగ సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం నల్లగొండలోని మనోరమ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ఓ మహిళా రోగి విజయ గాయశోదా హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ కు చెందిన నిపుణులైన రక్త నాళాల సమస్యల వైద్య బృందం అత్యంత క్లిష్టతరమైన ఓ కేసులో అనూహ్యమైన విజయాన్ని సాధించి ఓ నూతన అధ్యాయానికి తెర తీసింది. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన గౌరు అరుణ 57 సంవత్సరాల మహిళ కుడి భుజంలో తీవ్రమైన నొప్పితో, వాపుతో యశోదా మలక్ పేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అత్యవసర వైద్య చికిత్సా విభాగానికి వచ్చారన్నారు. 23 గంటల వ్యవధిలోనే నిపుణులైన యశోదా హాస్పిటల్ మలక్ పేట వైద్య బృందం స్కానింగ్ చేసి ఆమెకు కుడి సబ్ క్లావియెన్ ఆర్టరీకి కుడి వైపు భుజానికి రప్చర్ ఉన్నట్లు నిర్ధారించారు. వేగంగా స్పందించిన వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డా. రంజిత్ కుమార్ ఆనందసు, నేతృత్వంలోని వైద్య బృందం ఫెమోరల్ ఆర్టరీ ద్వారా లోకల్ అనస్థీషియా తో రైట్ సబ్లవెయిన్ ఆర్టరీ కి శస్త్ర చికిత్స జరిపి స్టెంట్ వేశామన్నారు. ఈరోగికి ఉన్న రెముటైడ్ ఆర్థరైటిస్ సమస్య కూడా ప్రమాదకరంగా పరిణమించే ప్రమాదం ఉన్నందున, జనరల్ ఫిజీషియన్ డా. రంగ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా దానికి కూడా చికిత్స మొదలుపెట్టామన్నారు. అనేక వైద్య శాఖల నిపుణుల సహకారంతో పోషకాహార చికిత్సలు, శరీర ద్రవ సంతులనం తదితర విభాగాలకు చెందిన సమర్థులైన వైద్య బృందాల సమర్థమైన చికిత్స ద్వారా అత్యవసర పరిస్థితిలో హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రి అత్యవసర చికిత్సా విభాగానికి వచ్చిన 72 గంటల వ్యవధిలోనే రోగిపూర్తిగా కోలుకుని, ఆరోగ్యాన్ని పుంజుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యిందన్నారు.నైపుణ్యం విస్పష్టంగా కనిపిస్తున్నాయనీ, మలక్ పేట యశోదా ఆసుపత్రి నిబద్ధతకు ఇవి చిహ్నాలని యశోదా హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు.మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో దేశంలోకెల్లా అత్యున్నతమైన ప్రమాణాలతోకూడిన ఆధునిక వైద్య సాంకేతికతతో, అత్యంత క్లిష్టమైన సమస్యలను పరిష్కరించే నిపుణుల బృందం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని యశోదా హాస్పిటల్ మలక్‌పేట్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలోని యశోదా హాస్పిటల్‌కి చెందిన అన్ని శాఖల్లో ఆధునిక వైద్య సదుపాయాలు, సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## హైస్కూల్లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*కట్టంగూర్, జూలై 10,ప్రభాతవార్త,*



గురుపౌర్ణమి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ యందు ఈ విద్యా సంవత్సరం నూతనంగా పాఠశాల ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగతం, గురు ఆశీస్సుల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచేందుకు ఏప్రిల్ నెల నుండి విస్తృతమైన ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల పరిధిలోని అన్ని ఆవాసాలలో నిర్వహించామని తద్వారా 100 నూతన అడ్మిషన్లు సాధించ గలిగామని తెలిపారు. నల్గొండ ఇతర ప్రాంతాల్లో ప్రముఖ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సైతం మన కట్టంగూరు పాఠశాలలో చేరడం కట్టంగూర్ ప్రజలకు మాపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి వారిని ఉత్తమ పౌరుల తీర్చిదిద్దడానికి మా ఉపాధ్యాయ బృందం ఎప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు గురు పౌర్ణమి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఉపాధ్యాయుల ఆశీస్సులను తీసుకున్నారు విద్యార్థులకు విద్యా ఆయురారోగ్యాలను ఐశ్వర్యాలను భగవంతుడు ఎల్లవేళల ప్రసాదించాలని మనస్ఫూర్తిగా విద్యార్థులను దీవించారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికి వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దోరేపల్లి పద్మావతి, ఉపాధ్యా యులు కొంక ఆంథోనీ, అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్, పంతంగి విఠల్, లోహిత్, మహాలక్ష్మి, రాణి, కనకదుర్గ, బి.నీరజ, అలాగే భారీ సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంఈఓ బాధ్యతలు సీనియర్ ఉపాధ్యాయులకే అప్పగించాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్**




**దేవరకొండ, జులై 10, ప్రభాతవార్త:** చందంపేట మండల విద్యాధికారి (ఎంఈఓ) బాధ్యతలను సీనియర్ ఉపాధ్యాయులకు కేటాయించడం మంచి దని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీనియర్ ఉపాధ్యాయులు తమ అనుభవం, విద్యా పరమైన పరిజ్ఞానంతో మండలంలోని విద్యాలయాల నిర్వహణ, పర్యవేక్షణలో సమర్థ వంతంగా వ్యవహరించగలరని చెప్పారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఎంఈఓ బాధ్యతలు సీనియర్లకు అప్పగించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పొట్ల రాకేష్, జొన్నలగడ్డ వరణ్, పర్వతం మునేష్, రాము, మల్లికార్జున్, వాజాద్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆరోపణ

**మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సర్వే**



**నల్గొండ రూరల్ మండలం జూలై 10, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామపంచాయతీ సర్వే.నం. 25 లోని 0.26 గుంటల ప్రభుత్వం భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆరోపిస్తూ ఒక దిన పత్రికలో ఇటీవల ఆర్టికల్ రావడం జరిగింది. దాన్ని ఆధారంగా చేసుకొని ఉన్నతాధికారుల ఆదేశానుసారం గురువారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌస్ బాబా, మండల సర్వేయర్ సైదులు తో కలిసి సర్వే నిర్వహించారు. ఈ విషయమై ఆర్ఐ గౌస్ బాబాను ప్రభాతవార్త ప్రతినిధి వివరణ కోరగా.. దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ ఆధారంగా మండల తహసీల్దార్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించడం జరిగిందని, 25 సర్వే నెంబర్ లో 0.26 గుంటల భూమి కబ్జాకు సంబంధించిన వివరాలను ఖచ్చితమైన సమాచారంతో ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా సర్వేయర్ గణాంకాలను ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. ఈ విషయంలో నిజాలు తెలిసేంతవరకు ఏలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దని సూచించారు.

## పారదర్శక ఓటరు జాబితా తయారీ

వేములపల్లి,జూన్ 10(ప్రభాత వార్త

పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారు ల (బి ఎల్ ఓ ) పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్. ఇలా త్రిపాఠి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా , 88 మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్ ఓలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. తప్పులు లేని,పారదర్శక ఓటరు జాబితా తయారీలో బిఎల్ ల పాత్ర ప్రధానమని, ఓటరు జాబితా తయారీలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించాలని, ప్రజాస్వామ్యానికి ఓటరూ జాబితా ముఖ్య మని, అర్హులుమాత్రమే ఓటరుగా ఉండేలా చూడాలని, నాయకుల ఎంపికలో



ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఎన్నికల్లో ఓటరు జాబితా కీలకమన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని బి ఎల్ ఓ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ సందర్భంగా సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వేములపల్లి తహసిల్దార్ హేమలత ,మాస్టర్ ట్రైనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు .

## రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని సహకార సంఘాలు ఎరువుల దుకాణాలలో రైతులకు అందుబాటులో కాంప్లెక్స్ ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏడిఏ రవినాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను, సహకార సంఘాలను ఆయన సందర్శించి మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్లు ఎరువులను రైతులకు అందించాలని, ఎవరైనా నిరాకరిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సాగర్ ఎడమ కాలువ కింద రైతులు దుక్కులు దున్ని ఖరీఫ్ సీజన్‌లో సేద్యం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారని సాగర్ నీటి విడుదలకు కొంత సమయం పడుతు ందని ఈలోగా రైతులకు కావలసిన యూరియాను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రతి రైతుకు నెలల వారీగా యూరియా అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతానికి నియోజకవర్గంలో 1276 మెట్రిక్ టన్నుల యూరియాతోపాటు అలాగే 2,600 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరు వులు రైతులకు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూరియా, ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్మకపో తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఏవో ప్రియతమ్‌కుమార్ ఉన్నారు.

## భారత మేదో సౌభాగ్యం బౌద్ధ తత్వం

నార్కట్‌పల్లి (ప్రభాతవార్త జూలై 10

బౌద్ధ తత్వం జ్ఞాన జ్యోతిగా ప్రపంచానికి వెలుగవ్వనుందన్నారు బుద్ధ విహార్ స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం హిస్టరీ మరియు టూరిజం,ఎంబీఏ టూరిజం విద్యార్థులు గురువారం నాగార్జునసాగర్ లోని బుద్ధ విహార్ లో జరిగిన గురు పూర్ణిమ ఉత్సవంలో భాగస్వాములై నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి,బుద్ధ విహార్ స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బౌద్ధ తత్వం జ్ఞాన జ్యోతిగా ప్రపంచానికి వెలుగవ్వనుందన్నారు. బౌద్ధ విహారాన్ని అధ్యయన కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంతో కలిసి విస్తృత అధ్యయనానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్య అతిదిగా విచ్చేసిన కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ పంచశీల,అష్టాంగ మార్గాలు వ్యక్తి నుంచి వ్యవస్థల వరకు ఉపయోగపడే జ్ఞాన మార్గంగా కీర్తించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥షరీఫ్, డా॥వసన రామకృష్ణ,డా ॥అనిత కుమారి, రమేష్ నాయక్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వేణుగోపాలుని కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 10

మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం పౌర్ణమి తిథి అందునా గురుపౌర్ణమి శుభ సందర్భంగా స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవం ఎంతో భక్తి శ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు.శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వధూవరులుగా అలంకరించి మహామండపంలో వేంచేయింపజేసి శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు.ఆలయ అధికారుల సూచనలతో సాంప్రదాయ దుస్తులలో స్వామి వారి కళ్యాణోత్సవానికి విచ్చేసిన తిలకించేందుకు విచ్చేసిన భక్తులు తన్మయత్వంతో స్వామి వారిని పూజించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభ స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్ రూరల్,జూలై10,(ప్రభాతవార్త:




మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి వారి దేవాలయంలోని శ్రీ అనంత పద్మనాభస్వామివారి కి పంచామృత అభిషేక కార్యక్రమాలుగురువారం ఘనంగా నిర్వహించారు.గురు పౌర్ణమి సందర్భంగా తెలంగాణా అనంత పద్మనాభస్వామి గా భక్తులు కొలిచే 24 అడుగుల స్వామివారి ఏకశిలా విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించి వస్త్రంతో పులమాలలతో సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు,భక్తులు కొత్త ప్రవీణ్‌కుమార్ గుప్తా,అపర్ణ,యరగాని రామస్వామి గౌడ్,కాసాని గోపాల్,ఒగిరంటి హరీష్,మేడ పురుషోత్తంరెడ్డి, వీరం జగన్మోహన్‌రెడ్డి,పోరెడ్డి వెంకటరెడ్డి,కీత వెంకటేశ్వరరావు,ఉప్పతల ఉదయశ్రీ, వల్లపుదాసు కొండలు,కుమ్మరి కుంట్ల వెంకటనారాయణ,మురారిశెట్టి నరసింహ్,మంచాల శ్రీధర్, ఈవో ఎంపీ లక్ష్మణరావు,ఆలయఅర్చకులు ముడుంబై హరీష్‌కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు,అనంతరావు,చంద్రశేఖర్,సైదులు,గురవయ్య,ముడుంబై లక్ష్మి,అనసూర్యమ్మ,పుష్ప,అరుణమ్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గురు పౌర్ణమి ఉత్సవములు

మేళ్లచెరువు జూలై 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి, వ్యాసపూర్ణిమ, గురుపూజోత్సవ ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి .ఉపాధ్యాయ గురువులు కర్నాటి లక్ష్మీనర్సింహారెడ్డి,పసుపులేటి అంజయ్యలను పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. శ్రీనగర్ కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో గురుపౌర్ణమి ఉత్సవములు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,రాఘవశర్మ,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు ఈవోగా నాగెళ్ల శంభిరెడ్డి

మేళ్లచెరువు జూలై 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఆలయ కార్యనిర్వహణ అధికారిగా నాగెళ్ల శంభిరెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, భక్తులకు అన్ని విధాల సౌకర్యములు కల్పించేందుకు, సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,ధర్మకర్తలు కమతం శ్రీనివాసరావు,చాగంరెడ్డి గోవిందరెడ్డి,ఒరుగంటి నర్సింహారావు,సుంకర బోయిన చందర్‌రావు,పందిరి నాగిరెడ్డి,కర్నాటి సత్యనారాయణరెడ్డి,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపాటు భక్తులు పాల్గొన్నారు.

## నారసింహుని సన్నిధిలో అభిషేకములు, గరుడ ప్రసాదముల పంపిణీ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 10

మండలంలో షాపల్లి గ్రామంలో భక్తుల కొంగుబంగారంగా కొలువై ఉన్న శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు ఉదయం 10 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకము, అనంతరం భక్తులకు గరుడ ప్రసాదము ఇవ్వబడునని ఆలయ అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు. అభిషేకము నిర్వహించే భక్తులు అక్కెనపల్లి లక్ష్మయ్య నాగమణి, ప్రశాంతి ,దీపిక ,పార్వతమ్మ కుటుంబ సభ్యులచే నిర్వహించబడుచున్నదని సకాలంలో విచ్చేసిన భక్తులకు అభిషేక సంకల్పము చెప్పడంతో పాటు సంతానం లేని వారికి వివాహం కాని వారికి కుజ దోషము కాలసర్ప దోషము ఉన్నవారికి గరుడ ప్రసాదము అందజేయబడును కావున భక్తులు సకాలంలో విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు.మరిన్ని వివరాలకు 98 6 66 722 74 నంబర్‌పై సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ ప్రాధామ్యా లను గుర్తించి పని చేయాలి

త్రిపురారం ప్రభాతవార్త:



ఉపాధి హామీ పథకం పనుల అమలులో ప్రభుత్వ ప్రాధామ్యా లను గుర్తించడంతోపాటు వనరుల కల్పనే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా మురుగు కాలువల వివర నిర్మించే సోక్ పి ట్స్ లను అవసరమున్న అన్ని చోట్ల నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పనులు పారదర్శక నిర్వహణ కొరకు చేపట్టే సామాజిక తనిఖీల్లో పాటించవలసిన పలు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు వనమహో త్సవం లో భాగంగా ఈనెల 14 వరకు అన్ని గ్రామాలలో 80!! మొక్కలు నాటాలని, మండలానికి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వాటిని నాటి సంరక్షించాలన్నారు. గ్రామాలలో చేపట్టే ఉపాధి హామీ పనులను నిబంధన మేరకు చేపట్టి కూలీలకు పని కల్పించడంతోపాటు గరిష్ట వేతనం వచ్చేలా చూడాలని, వేతనాలు సక్రమంగా అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో నిర్మిస్తున్న సోక్ పిట్స్ ను ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఇంచార్జ్ ఎంపీవో కోడి రెక్క రాజేందర్, ఏపీవో శ్యామల తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ

## ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

. త్రిపురారం. ప్రభాతవార్త:



ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా గురువారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన గ్రామ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం ఎస్.అశోక్ కుమార్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ప్రమాద,రుణబీమా, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్థిక అక్షరాస్యత,అమ్మ ఆదర్శ పాఠశాల, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు, జెండర్ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం సంఘాల సభ్యుల మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సీసీలు దేవ్ సింగ్,మురళీ, హేమానాయక్, వివో అధ్యక్షులు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

మిర్యాలగూడ జూలై 10 ప్రభాతవార్త



విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ పేర్కొన్నారు. గురువారం పలు సమస్యలు కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ కు అందజేశారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు సుమారు 300 మంది విద్యనభ్య సిస్తున్నారని. కనీసం వారికి మౌలిక వసతులు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆయన వెంట మండల కార్యదర్శి వీరన్న. భాను ప్రసాద్. శివ. మధు. సూర్య తదితరులున్నారు

## ట్రాక్ ఏర్పాటు చేయొద్దని వినతి

మిర్యాలగూడ జూలై 10 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవద్దని, మైదానాన్ని క్రీడలకే పరిమితం చేయాలని క్రీడాకారులు నల్లగొండ జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి అక్బర్ ఆలీని గురువారం కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మైదానంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి గాను పరిశీలించి మున్సిపల్ అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించి వెళ్లిన అనంతరం క్రీడాకారులు అక్కడ ఉన్న అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి క్రీడలు నిర్వహించుకునే అవకాశం ఉండదన్నారు. ట్రాక్ ఏర్పాటు వల్ల మైదానం కుంచించుకు పోతుందని, క్రికెట్, హాకీ, ఫుట్ బాల్ ఆడేందుకు అవకాశం ఉండదని వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లకు వినతి పత్రాలు సమర్పిస్తామని వారన్నారు. వారి వెంట ఎస్ఎస్పీ శ్రీను, అతీఫ్, హాజీ, రవి, ఆరిఫ్, సైదులు, వెంకన్న, ఇర్ఫాన్ లున్నారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మిర్యాలగూడ జూలై 10 ప్రభాతవార్త



వార్డు ప్రజల సమస్యల పరిష్కారం... ఎల్లప్పుడూ అభివృద్ధి పనుల్లో నిమగ్నమయ్యే ఆ బీఆర్ఎస్ నేత, అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్... ఆపదలో ఉన్న... తన వార్డు సభ్యుడైన దయాలసిస్ పేషెంట్ కు తన రక్తం అందించి మరోసారి తన సేవ గుణాన్ని చాటుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మిర్యాలగూడ పట్టణం లోని 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీ వాసి బాదావత్ బిక్షం స్థానిక జ్యోతి ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేశారు. పరీక్షించిన వైద్యులు అతనికి బ్లడ్ తక్కువ గా ఉందని బ్లెడ్ ఎక్కించాలని సూచించారు. ఈ నేపథ్యంలో మాజీ కౌన్సిలర్, అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆస్పత్రికి చేరుకొని బ్లెడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఆపదలో ఉన్న తన ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నానని... రోడ్డు ప్రమాదాలు, ఇతర యాక్సిడెంట్ల వేళ ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి ఏ అవసరం ఎదురైనా తమకున్న పరిధిలో స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొంగరి శివ కుమార్, బదావత్ బాలకృష్ణ, చొల్లేటి భాస్కరాచారి ఉన్నారు.

## సమాజ నిర్దేశకులు గురువులే

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 ప్రభాతవార్త

సమాజ పురోగతికి నిర్దేశకులు గురువులేనని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ అన్నారు. గురువారం గురు పౌర్ణమి పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో రిటైర్డ్ టీచర్లను పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి తల్లిదండ్రుల తర్వాత గురువులకే గొప్ప స్థానం ఉందని తెలిపారు. శ్రీరాముడు వశిష్ట మహర్షి దగ్గర, కృష్ణుడు సాందీపుని ముని వద్ద, ఛత్రపతి శివాజీ సమర్థ గురు రామదాసు వద్ద శిష్యరికంతో ఉన్నత స్థానాలకు ఎదిగారని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భా గంగా రిటైర్డ్ టీచర్స్ అయిన పులిపాటి నర్సయ్య,ఎ బి.దేవదా నం,ఎండి.ఎ మయినుద్దీన్, పి. మోహన్, కె. వి. ఎన్. మూర్తి, బి. రామలక్ష్మమ్మలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతలపూడి ఉమామహేశ్వరరావు,ధేనుమకొండ రామరాజు,గుండా గోపి,కొల్లోజు నాగేంద్రచారి,కంటు నా గరాజు,హ రీష్,నర్సింహరావు,బల్వంత్‌సింగ్‌తోపాటు విశ్రాంత ఉద్యోగులు ఎం.ఎస్.ఎన్.రాజు,చంద్రశేఖ ర్,అల్వాలచంద్రయ్య,తాటిప్రభాకర్‌రెడ్డి,కె.లక్ష్మయ్య, పిఎల్ఎన్.రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న జిల్లా ఫారెస్ట్ అధికారి దంపతులు

మేళ్లచెరువు జూలై 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును గురువారం జిల్లా ఫారె స్ట్ అధికారి సతీష్‌కుమార్ దంపతులు దర్శించుకున్నారు. గురు పూజోత్స వ కార్యక్రమాలలో, అభిషేకములలో పాల్గొన్నారు. సతీష్‌కుమార్ దంపతులను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మతోపాటు ధర్మకర్తలు పాల్గొన్నారు.

## 20వ వార్డు సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ: జూలై 10 ప్రభాతవాం



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధి రెడ్డికాలనీ 20వ వార్డు సమస్యలు పరిష్కరించాలి మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి కోరారు. తెలంగాణ రైసింగ్ 100 డేస్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి కాలనీలో పర్యటించి మాట్లాడారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పర్చ ఇంటి కనెక్షన్లను యు జి డి లో కలిపి మురుగు నీటి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి వీధుల్లో చెత్త నియంత్రణ చేపట్టి చౌరస్తాల్లో చెత్త తొలగింపు చేపట్టాలని కోరారు. లైట్లు అమర్చి కోతుల బెడద నివారించాలని కోరగా స్పందించిన కమిషనర్ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లు వెంకటరమణ.శ్వేత. వర్క్ ఇన్స్పెక్టర్ వతాని కృష్ణ .శంకర్.హనుమాన్. ప్రసాద్.వార్డ్ ఆఫీసర్ సురేష్ చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు. జవాన్ శేఖర్.శివాజీ తదితరులు పాల్గొన్నారు

## కళాకారుడు బొట్టు శీను కుటుంబానికి ఆర్థిక సాయం.

త్రిపురారం.ప్రభాతవార్త:

మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన ధూమ్ ధామ్ కళాకారుడు, మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రజా కళాకారుడు కలకొండ( బొట్టు) శీను కుటుంబాన్ని గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన బాబి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆయన బాధ్యత కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేశారు. గుండెపోటుతో మృతి చెందిన కళాకారుడు శ్రీను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని, మృతుడి అంతిమయాత్రకు హాజరైన బంధువులకు అదేరోజు భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ ఎడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ ఎంపీపీ బుర్రి రామ్ రెడ్డి, కలగాని శ్రవణ్, నరసింహ,రవి నాయక్,బిచ్చు నాయక్, భీమా, మోహన్,మట్టయ్య, నర్సయ్య, శివారెడ్డి, నాగార్జున రెడ్డి లింగస్వామి తదితరులున్నారు.



# ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి

## సాయి నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

*నేరేడుచర్ల జూలై 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలతో సాయి నామ స్మరణతో మార్మోగింది, ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ. రవికుమార్. ఓంకార్ల ఆధ్వర్యంలో ఉదయం కాగడ హారతి. పంచామృతాలతో అభిషేకాలు. స్థానిక శివ సాయి ధాన్యం ఆఫీస్ సహకారంతో పూలతో ప్రత్యేక అలంకరణ. మధ్యాహ్న హారతి. గురుపూజోత్సవం నిర్వహించారు సాయి భక్తులు మహిళలతో మందిరం కిక్కిరిసిపోయింది. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి కీర్తనలతో సాయి నామ స్మరణతో మందిరం పరిసర



ప్రాంతం మార్మోగింది. అనంతరం మాజీ సోమప్ప చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతుల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షి ంచి తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమాల లో స్థానిక ప్రముఖులు గుండా సత్యనారాయణ భువనగిరి అంజయ్య పులిజాల వెంకటరమణారావు ఎంబీఏ సీతారామరెడ్డి కే సూరిబాబు కందిబండ శ్రీనివాసరావు గజవల్లి వెంకటేశ్వర్లు కొత్త లక్ష్మణ్ నాగండ్ల వెంకటేశ్వరరావు గోళ్ల సుధాకర్ నిమ్మగడ్డ సుబ్బారావు నీల శ్రీనివాస్ గొల్ల శ్రీనివాస్ ఆరిబండి కిరణ్ మాశెటీ సైదయ్య ఊటుకూరి నటరాజ్ గంధం శావయ్య గజ్జల కోటేశ్వరరావు ఉప్పల పుల్లయ్య గుంటూరు శీను ఇనపాల పిచ్చిరెడ్డి అనంతుల సత్యనారాయణ రాచకొండ అంజయ్య కందిబండ నాగేశ్వరరావు కందిబండ హరి కన్నెగుండ్ల వెంకటేశ్వర్లు వంకాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యాదగిరిరావు

*నేరేడుచర్ల జూలై 10 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు. మట్టపల్లి సైదులు లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు గురువారం నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నే గ్రామంలోని అరబండి ఓంకార్ భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు, సిపిఎం మతానికి వ్యతిరేకం కాదని, మత ఉన్మాదానికి వ్యతిరేకం అన్నారు,



ప్రపంచ మానవాళికి విముక్తి చూపించిన ఎర్రజెండా అని, సోషలిజం అజేయమనిపేర్కొన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. ఓడిన, గెలిచిన ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల ఎజెండా అన్నారు. భారత దేశంలో జనతా ప్రజాస్వామిక విప్లవం సాధనకు కార్మిక, కర్షక ఐక్యతతో వర్గ పోరాటాలు ఉధృతం చేయాలనిసూచించారు, ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందన్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలలో గ్రామపంచాయతీలు కైవసం చేసేందుకు కార్యకర్తల కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణా తరగతులకు సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగ. మొదట పార్టీ పతాకాన్ని సిపిఎం నాయకులు నందమూరి బాబురావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అల్వాల శ్రీధర్, మర్రి నాగేశ్వరరావు, కట్ట మధుబాబు, మామిడి నాగ సైదులు, బుడిగె ధనుంజయ్ గౌడ్, బొప్పాని విలోచనారాణి, మచ్చ సోమయ్య, సిరికొండ చిన శ్రీనివాస్, సిహెచ్ అప్పారావు, పర్సన బోయిన సైదులు, ఆరే వెంకటయ్య, పాలకూరి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఔషద మొక్కల పెంపకంతో ఆరోగ్య పరిరక్ష

### విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్

*నేరేడుచర్లజూలై 10 ప్రభాతవార్త*

ఔషధ మొక్కల పెంపకంతో ఆరోగ్య పరిరక్షణ కలుగుతుందని విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దిన్ పేర్కొన్నారుగురువారం తెలంగాణ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ ఏకో క్లబ్ పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఔషధ మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూఔషద మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచడం ద్వారా అనేక వ్యాధుల నివారణకు ఉపశమనాన్ని కలిగిస్తాయని అన్నారు, ప్రతిఒక్కరికి ఔషద మొక్కల గురించి అవగాహన ఉండాలన్నారు. జిల్లాలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో ఔషద మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, సిజీఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, జిల్లా కో ఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య, స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్ ను తొలగించాలి:బానోతు రంగా నాయక్

*మఠంపల్లి, జూలై 10 ప్రభాతవార్త;*

మండలంలోని భీల్యానాయక్ తండా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల స్థలంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు ఏర్పాటు చేసుకున్న బోర్ ను అధికారులు వెంటనే తొలగించాలని మండల బి జె పి గిరిజన మోర్చా నాయకుడు బానోతు రంగా నాయక్ కోరారు. గురువారం పార్టీ నాయకులతో కలసి అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాఠశాల స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని గతంలో అనేక దొంగతనాలు జరిగినాయని పాఠశాల చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచెను, రాతి స్థంబాలను కొంతమంది దొంగలించారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిరక్ష ్యంల్ల వల్ల ఈదారుణలు జరుగుతున్నాయని వెంటనే బోర్ ను సీజ్ చేయాలని లేదంటే గిరిజన మోర్చా ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ బి సి సెల్ మండల అధ్యక్షులు సంపతి ఆదినారాయణ యాదవ్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు ఆరాల సైదులు, బి జె పి పార్టీ మండల ఉపాధ్యక్షుడు బానోతు బాలు నాయక్, దారావత్ నాగ నాయక్ పాల్గొన్నారు.






## అవోపా స్కాలర్ షిప్‌ల కు ధరఖాస్తుల ఆహ్వానం

*హుజూర్ నగర్ టౌన్, జూలై 10, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గం లోని ఆర్యవైశ్య పేద, మెరిట్ విద్యార్థులకు ప్రతి ఏడాది అఅందజేసే స్కాలర్ షిప్ లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యద ర్శులు వంగవేటి సతీశ్ కుమార్ పెనుగొండ శ్రీనివాస్ లు గురువా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 వ తారీకు నుంచి ఆగస్టు10 వ తేదీ వరకు ధరఖా స్తులు స్వీకరించనున్నట్లు వారు పేర్కొన్నారు. అర్హులైన వారు ధరఖాస్తు చేసుకునేందుకు హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ సాయి సంతోషి ఏజెన్సీస్ లో దరఖాస్తులు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. నియో జకవర్గం లోని ఆర్యవైశ్య పేద మెరిట్ విద్యార్థులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకొని స్కాలర్షిప్ లు పొందాలని వారు అన్నారు.

## నేరేడుచర్ల లో 38 వ రోజుకు చేరిన100 రోజుల ప్రణాళిక

*నేరేడుచర్ల జూలై 10 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో చేపడుతున్న 100 రోజుల ప్రణాళిక గురువారం 38వ రోజు కు చేరింది, పురపాలక సంఘం పరిధిలోని 14వ వార్డులోని విశ్వ బ్రాహ్మణ సంఘం ఏరియా లో డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీయించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పిలు సర్వే నిర్వహించారు, 14వ వార్డులోని విశ్వ బ్రాహ్మణ బ్రాహ్మణ సంఘం ఏరియాలో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించారు ,పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు ,మురుగు కాల్వల వెంట గడ్డి పెరుగకుండా గడ్డి మందు స్ప్రే చేయించారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పిలు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు

## నీట్ రాష్ట్రస్థాయిలో 1385వ ర్యాంకు సాధించిన శరణ్ జిత్ రెడ్డి

*నేరేడుచర్లజూలై10 ప్రభాతవార్త*



నేరేడుచర్ల శ్రీవాణి ఇంగ్లీషు మీడియంలో విద్యనభ్యసించిన నేరేడుచర్లకు చెందిన పూర్వ విద్యార్థి దొంతిరెడ్డి శరణ్ జిత్రెడ్డికి నీట్ రాష్ట్రస్థాయి ర్యాంకులలో 1385వ ర్యాంకు సాధించినట్లు శ్రీవాణి డైరక్టర్ కొణతం సీతారాంరెడ్డి గురువారం తెలిపారు. పదవ తరగతి శ్రీవాణి విద్యాసంస్థలో అభ్యసించిన శరణ్ జిత్ రెడ్డి, ఇంటర్మీడియట్ మాదాపూర్ నారాయణ కళాశాలలో విద్యనభ్యసించాడు. రాష్ట్రస్థాయిలో1385వ ర్యాంకు సాధించడం పట్ల ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బంధువులు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు అభినందించారు.

# వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

ఆలేరు జులై 10(ప్రభాతవార్త :

రాష్ట్రంలో అధికారిక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా వాణిజ్య పంటల సాగుపై అధిక ప్రోత్సాహం ఇస్తుందని ,వాణిజ్య పంటల పై రైతులంతా దృష్టి సారించి గరిష్ట ఆదాయాన్ని పొందాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర ఆయిల్ ఫీడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు అన్నారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంకు హాజరై ఆయిల్ ఫీడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రైతుల పాలిట కల్ప వృక్షం పామ్ ఆయిల్: రైతులు లాభసాటి వ్యవసాయం కోసం ఆయిల్ ఫామ్. జిల్లాలో 4500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేశామన్నారు. రైతు నాలుగు సంవత్సరాలు కష్టపడితే ఆయిల్ ఫామ్ తోట మనల్ని కాపాడుతుందన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అగ్రికల్చర్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ నేతృత్వంలో రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం రైతులకు ముందుంటుందన్నారు. సాంప్రదాయ పంటలే కాకుండా ఇతర పంటలను కూడా రైతులకు పరిచయం చేసి పండించే విధంగా చూడాలన్నారు. ఆలేరు మండలంలో 500 ఎకరాలు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసామన్నారు. నారాయణరెడ్డి, సీతారామరెడ్డి



25 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటామన్నారు. రైతులు రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆయిల్ ఫామ్ తోటలను పెంచేందుకు ముందుకు సాగుతుందన్నారు. 20 రూపాయలకు ఒక మొక్క సబ్సిడీ పరంగా ప్రభుత్వం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఆర్టికల్చర్ జిల్లా ఆఫీసర్ సుధారాణి, బాబురావు, టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉపేందర్ రెడ్డి, మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మండల ఎంపీపీ అశోక్, ఏవో శ్రీనివాస్, ఆర్టికల్చర్ ఆఫీసర్ స్రవంతి, ఏఈఓ లు, రైతులు,తదితరులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం త్వరతగతిగా పూర్తిచేయాలి. జిల్లా కలెక్టర్

ఆలేరు జులై 10 (ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అలసత్వం వహించొద్దని, త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించరు. ఈ సందర్భంగా లబ్దిదారులకు త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. సత్యాంజనేయ ప్రసాద్, యం.పి.ఓ.అనురాధ, హౌసింగ్ ఏ.ఇ. జ్యోతి, మంతపురి గ్రామ ప్రత్యేక అధికారి పి.చైతన్య ,పంచాయితీ కార్యదర్శి జి.శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, పెరపు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డిపై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు ఆక్షేపనీయం

: సట్టు తిరుమలేష్



రాజాపేట, జులై 10 ప్రభాతవార్త : బిఆరెస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆరోపణలను చేయడం పట్ల కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తూ రాజాపేట బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సమావేశం గురువారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ శ్వేత పత్రం విడుదల చేయాలని అడిగినందుకు గొంతు నొక్కే విధానాలు అవలంభిస్తున్నారన్నారు. విమర్శకు ప్రతి విమర్శలు మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మరొకసారి టిఆర్ఎస్ నాయకుల పైన ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, జల సాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, పారుపల్లి మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్ ,ఎడ్ల రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్, సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్, నర్సాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మా భాస్కర్ రెడ్డి,రామిడి అశోక్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మోత్కుపల్లి బాలకృష్ణ, గొల్లన రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వినయ్.

ఆలేరు జులై 10 (ప్రభాతవార్త :



ఆలేరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్స్పెక్టర్గా ఇన్. వినయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ, సి ఐ కొండలరావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## బదిలీలతో కూడిన ప్రమోషన్ షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలి

..తపస్ రాష్ట్ర కార్యదర్శి సి.వి.శ్రీనివాస్



రాజాపేట జులై 10 ప్రభాతవార్తతెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రాజపేట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి సివి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వము 2023 నుండి రావాల్సిన పిఆర్సి ని వెంటనే కమిషన్ నుండి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐదు డి.ఏ లు పెండింగ్ లో ఉండడం అనేది చాలా బాధాకరమైన అంశమని వెంటనే డి.ఎ లు కూడా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. జేఏసీ లో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన మేరకు ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులను కేంద్ర ప్రభుత్వం(సీజి హెచ్ ఎస్) మాదిరిగా అమలు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలము జీతం చెల్లించి మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పలుగుల రాజు, మండల గౌరవాధ్యక్షులు నమిలే భరత్ కుమార్ గౌడ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుడుకు జానయ్య , పున్న సత్యానంద్ మండల ఆర్థిక కార్యదర్శి బి. బాలరాజు తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులకు సత్కారం

రాజాపేట జూలై 10 ప్రభాతవార్త:



రాజపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యకులు మేకల రమేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన గురు పూర్ణిమ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్ , రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, భవిత సెంటర్ ఐ ఈ ఆర్ టి సంధ్యారాణి , సేంద్రీయ వ్యవసాయం చేస్తూ 107 సార్లు రక్తదానం చేసి 37 సార్లు ప్లేట్లెట్స్ ఇచ్చి తెలంగాణలో మొదటి వ్యక్తిగా ఎంతోమందికి రక్తదానం చేసిన మేక వెంకట్ రెడ్డి , చిందు కళాకారులు పిల్లుట్ల ముకుందము , హరిదాసు కీర్తన కళాకారులు తండ్రి వృత్తి వారసత్వం కొనసాగిస్తున్న రేపాక భాగ్యలక్ష్మి , రాష్ట్ర ఉత్తమ అర్చక స్వామి అవార్డు గ్రహీత చలివెందుల రామకృష్ణ శర్మ లకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు, రాజపేట పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, మండల ప్రధాన కార్యదర్శి మెండు భవన్ రెడ్డి ,పారుపల్లి సంజీవరెడ్డి, మెండు మనీకుమార్ రెడ్డి, ఉప్పరి మల్లేశము, భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరే రామ హరే కృష్ణ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ గురు చరిత్ర పారాయణం ప్రారంభం

రాజాపేట జూలై 10 ప్రభాతవార్త :

గురుపౌర్ణమిని పురస్కరించుకొని హరే రామ హరే కృష్ణ భక్త బృందం వారు భక్తిశ్రద్ధలతో 7 గురువారాలు పాటు శ్రీ గురు చరిత్ర పారాయణం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దత్తాత్రేయ స్వామి మహిమలను వివరించే శ్రీ గురు చరిత్రలోని మొదటి నుండి తొమ్మిదవ అధ్యాయం వరకు గురువారం పారాయణం చేయనున్నారు.ప్రారంభ కార్యక్రమం జూలై 10, గురువారం సాయంత్రం గంటలకు బేగంపేట గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జరగనుంది.ఈ కార్యక్రమానికి ప్రసాద ఏర్పాట్లలో అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ హరే రామ హరే కృష్ణ భక్త బృందం సహకరించారు.ఈ పారాయణం ప్రతి గురువారం సాయంత్రం నిర్వహించబడుతుంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దివ్య అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## రైతులకు యూరియా బస్తాలు అందుబాటులో ఉంచాలి

ఏడీఏ శాంతి నిర్మల

మోటకొండూర్ జులై 10 ప్రభాతవార్త : రైతులకు యూరియా బస్తాలు అందుబాటులో ఉంచాలని ఏ డి ఏ శాంతి నిర్మల అన్నారు గురువారం మండల వ్యవసాయ అధికారి రమాదేవితో కలిసి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల లోని ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు స్టాక్ నిలువలు, ధరల పట్టిక బోర్డు, ఇతర ధ్రువీకరణ పత్రాలు, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు అనంతరం ఏ డి ఏ శాంతి నిర్మల మాట్లాడుతూ యూరియా స్టాక్ లేదని వస్తున్న వదంతులను రైతులు నమ్మొద్దని అన్నారు మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ప్రైవేట్ డీలర్ల వద్ద మొత్తం 155 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు ఈ సీజన్ కు రైతులకు అవసరం మేరకు యూరియాని వినియోగించుకోవాలని సూచించా రు ఫెర్టిలైజర్ కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకురావాలని సూచించారు అలాగే రైతులు కొనుగోలు చేసే సమయంలో బిల్లులను తీసుకోవాలని రైతులకు సూచించారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

*తుంగతుర్తి. జూలై 10. ప్రభాతవార్త.*



14న తిరుమలగిరి లో పేద ప్రజానీకానికి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని ఈ సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ౹ ఫంక్షన్ హాల్ లో ముఖ్యమంత్రి సభకు సన్నాహక సమావేశంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ తిరుమలగిరిలో జరగడం ఎంతో సంతోషకరమని ఈ సభ ఏర్పాటుకు జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేయడం హర్షణీయమని అన్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హాజరుకానున్న భారీ బహిరంగ సభను నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో పేద ప్రజల కోసం అనేక పథకాలు అమలవుతున్న తీరును ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు రానున్న కాలంలో రాష్ట్రంలో ఇటు తుంగతుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగారి గోవర్ధన్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న దేవాలయ చైర్మన్ ఎలగందుల సంజీవ.కాంగ్రెస్ నాయకులు రేగటిరవి .ఝాన్సీ రెడ్డి. మరగాని వెంకటయ్య. రుద్ర రామచంద్రు నల్లురామచంద్రారెడ్డి. జై బాబు జై భీమ్ సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్లఅనిల్ లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

# సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

*నూతనకల్.జూలై 10 ప్రభాత వార్త.*

.. ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పదవులు దక్కుతాయని విభేదాలు లేకుండా కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయని ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సీఎం బహిరంగ సభకు మండలం నుండి మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ జన్నారెడ్డి వివేక్ రెడ్డి తుంగతుర్తి



మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పి ఎ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి పాల్వాయి నాగరాజు కందాల దామోదర్ రెడ్డి దరిపెల్లి వీరన్న కట్ట మల్లారెడ్డి పచ్చిపాల సుమతి వెంకన్న గుగులోత్ కృష్ణ నాయక్ పసుల అశోక్ యాదవ్ బంటు బద్రి బొడ్డుపల్లి అంజయ్య బురెడ్డి సంజీవరెడ్డి నెల్లుట్ల మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల నమోదులో బిఎల్ఓ ల పాత్ర కీలకం

*నూతనకల్.. జూలై 10 ప్రభాతవార్త.*



.. ఓటర్ల నమోదులో బిఎల్ఓ ల పాత్ర అత్యంత కీలకమని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు గురువారం మండల కేంద్రంలోని బిఎల్ఓ ల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరికి వినియోగించుకునేలా చేయడంలో బూత్ స్థాయి అధికారుల కృషి అభినందనీయమని సమర్థవంతమైన ఓటర్ల జాబితా నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో 35 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి ఎన్నికల నియమాలు ఓటర్ నమోదు ప్రక్రియ పంపిణీ విధానం అప్లికేషన్ వినియోగం వంటి అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రావు నాయబ్ తహసిల్దార్ వంశీ రాజ్ శిక్షణ నిపుణులు రెవెన్యూ సిబ్బంది బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు

## ఆసరా పింఛన్లు ప్రభుత్వం పెంచాలి

*తుంగతుర్తి. జులై 10. ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు తక్షణమే పెంచాలని వీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు కూడా వికలాంగుల, వితంతువుల, వృద్ధాప్య, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచకపోవడం దారుణమన్నారు. ఈనెల 14న సూర్యాపేటలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి ఒక్క వికలాంగుడు, ఆసరా పెన్షన్ దారులు కంకణ బద్ధులై పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ మండల నాయకులు చెడుపాక చంద్రయ్య, జలగం సైదులు, అరవిందు, రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి అనేది గురువులను పూజించే ఒక పవిత్రమైన రోజు

*తుంగతుర్తి. జులై 10. ప్రభాత ప్రభాతవార్త.*



గురువులను పూజించే ఒక పవిత్రమైన రోజు అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, అయ్యప్ప గురు స్వాములను ఘనంగా శాలువాలతో సన్మానించి మాట్లాడారు. గురువులను సన్మానించడం అనేది మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీక అని, కుల మతాలకు అతీతంగా జరిగే కార్యక్రమం గురుపూజోత్సవం అని, అన్ని రంగాల్లో ఉన్న గురువులను ప్రతి శిష్యుడు సన్మానించుకోవాల్సిన అవసరం ఉందని, మనకు జ్ఞానాన్ని, జీవన విలువలను బోధించిన గురువులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, వివిధ మండలాల అధ్యక్షులు వేల్పుల బంగారు రాజు, కూర శంకర్, చాడా మంజుల రెడ్డి, జిల్లా నాయకులు గాజుల మహేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతం సాగర్ యాదవ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాలవరపు సంతోష్, కాసం మల్లయ్య, ఒరుగంటి అంతయ్య, మిట్టగడుపుల పురుషోత్తం, మేనేని మాధవరావు, అయ్యప్ప గురు స్వాములు గుజ్జ నరేందర్, ప్రతాప్, సత్యం బీజేపీ నాయకులు రఫిక్, శివ, సాయికృష్ణ, కాశినాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ముమ్మరంగా జరుగుతున్న ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు

*తిరుమలగిరి జూలై 10 ప్రభాతవార్త.*



ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాటు ముమ్మరంగా జరుగుతున్నాయి తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా రావడంతో వినియోగ వర్గంలోని ప్రజలను అధిక సంఖ్యలో తరలించడానికి నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు ముఖ్యమంత్రి వచ్చి నియోజకవర్గానికి అభివృద్ధి కార్యక్రమాలకు వరాలు కురిపించాలని నాయకులు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తూ భారీ సంఖ్యలో 50 వేలకు తగ్గకుండా జన సమీకరణ చేయాలని నాయకులలో చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా ముఖ్యమంత్రి దృష్టిలో పడి అభివృద్ధి కార్యక్రమాలు అందిపుచ్చుకోవాలని నాయకులలో చర్చించుకుంటున్నారు సభ సక్సెస్ కొరకు కింది నాయకుల నుండి చర్చలు సాగుతున్నాయి ఏది ఏమైనా ఇక్కడ మాత్రం సభ సక్సెస్ వరకు తీవ్ర ప్రయత్నం అందరూ చేస్తున్నారు.

## ఉండ్రుగొండ లో ఘనంగా సుదర్శన హోమం

*సూర్యాపేట జూలై 10 ప్రభాతవార్త:*



ఉండ్రుగొండ లో వెలసిన లక్ష్మీ ౹ నరసింహ స్వామి ఆలయంలో గురువారం ఆషాడ మాస సందర్భంగా సుదర్శన సహిత లక్ష్మీ ౹ నరసింహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీమన్ కిరణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా విశ్వక్షేణ ఆరాధనా, పుణ్యహ వచనం, సుదర్శన శతక లక్ష్మీ ౹నరసింహ కరావ లంబ స్తోత్ర హోమం, శ్రీ సుక్త హోమం, మహా పూర్ణహుతి నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు హైదరాబాద్, ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదల అనంతరం అన్నదానం చేశారు. ఈకార్యక్రమం లో అర్చకులు లోకాచార్యులు, స్వామినదా చార్యులు, సూర్యప్రకాష్ శాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ అదుర్తి రామయ్య, బందకవి కృష్ణ మోహన్ శ్రీనివాస్, కృష్ణ, నర్సయ్య, మణికంఠ పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

*నాగారం జూలై 10ప్రభాత వార్త.*

ఈ నెల 14 వ తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీ లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు తొడుసు లింగయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు నేటి వరకు 15,000 కోట్ల అభివృద్ధి పనులు చేశారని అన్నారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ చేయించ్నడ శాసనసభ్యులు గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు.మండలం నుండి నాయకులు కార్యకర్తలు రైతులు 5000 మంది తరలించి వచ్చి సభను విజయవంతం చేయాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం పసుపులేటి వెంకట్ రెడ్డి నాతి వీరమల్లు అనంతుల వెంకటయ్య కన్నెబోయిన రాంమూర్తి భ్నయ్య వెంకన్న ముకుందరెడ్డి బొజ్జ బిక్షం పంది శ్రీను సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి దశరథ శ్రీను రామ్ రెడ్డి నాయకులు మల్లెపాక నాగార్జున రామ్మూర్తి చంద్రశేఖర్ వెంకన్న ఉపేందర్ యాదగిరి సైదా తదితరులు పాల్గొన్నారు.

# సానిక సంస్థల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



చౌటుప్పల్, జూలై 8 (ప్రభాతవార్త)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ అన్నారు. దండుమల్కాపురంలో గురువారం బిఆర్ఎస్ గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఆదిపత్యం కోసం రాజకీయ వేధింపులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తీసుకెళ్లి బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సంఘటితంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ముదిగొండ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో కో-కన్వీనర్ జొన్నగంటి గోపాల్, వెంటకేశం, సిలివేరు వెంకటేశం, చామట్ల పరమేష్, సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం శివకుమార్, మల్కాజిగిరి శ్రీశైలం, రాచర్ల వెంటేశం, పబ్బు శివ తదితరులున్నారు.

# బఫర్ జోన్‌లో అక్రమ నిర్మానాలను అరికట్టాలి

చౌటుప్పల్, జూలై 10 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండకు వెళ్లే దారిలో సర్వే నెం.176లో బఫర్ జోన్‌లో నాలా స్థలాన్ని ఖబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు బిజెపి నాయకులు గురువారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో ఇదే స్థలంలో అక్రమ నిర్మాణాలను చేపడితే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, వెంటనే అక్రమ నిర్మాణాలను సందర్శించి కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కానీ నేడు మున్సిపాలిటీ పాలకవర్గం లేని సమయంలో సదరు స్థలంలో తిరిగి అక్రమ నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్‌కు విన్నవించినా అక్రమ కట్టడాలను నిలుపుదల చేయడంలో చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ విషయంపై వెంటనే ఆర్డిఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డిని కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులురాలు కదారి కల్పన, రూరల్ అధ్యక్షులు అశోక్, సీనియర్ నాయకులు రామనగోని శంకర్, దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చిలుకని మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, ఊడుగు యాదయ్య, పబ్బు భిక్షపతి, కాసుల వెంకటేశం, గోశిక పురుషోత్తం, దిండు భాస్కర్, తడక సురేఖ, గోశిక నీరజ, పాలెం అశోక్, కానుగు శేఖర్, ఉప్పాగుల నాగరాజు, తోకల సాయి, బుడ్డ సురేష్, బడుగు కృష్ణ, వంశీ, వేణు, దామోదర్‌రెడ్డి, వరగంటి భానుప్రకాష్, గౌతమ్, కల్యాణ్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, లింగస్వామి తదితరులున్నారు.




## బహిరంగ సభను విజయవంతం చేయండి

మద్దిరాల/ జూలై 10:(ప్రభాతవార్త):



14న తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 18 నెలల కాలంలోనే అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గత పది సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం ఎలాంటి రేషన్ కార్డు ఇవ్వలేదని అర్హులైన అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవుల మల్లు యాదవ్ మార్తా కృష్ణమూర్తి వల్లపూ రమేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిపాల సుమతి వెంకన్న బర్పటీ ఉపేందర్ వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొమ్ము వెంకన్న రేసు విజయ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పిఆర్‌సిపి ప్రకటించాలి

చౌటుప్పల్, జూలై 10 (ప్రభాతవార్త)




పిఆర్‌సి గడువు ముగిసి రెండేళ్లు అవుతుందని, వెంటనే 53/పిట్మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ప్రభుత్వాన్ని కోరారు. టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రంగాన్ని నియమించాలన్నారు. పిఎస్.హెచ్ఎం పోస్టుల పదోన్నతులు కల్పించాలన్నారు. విద్యాశాఖలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, 010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యూలర్ చేయాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొసను మమత, మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాస్, ఎస్.పరమేష్, జి.జగన్, జి.వెంకటేష్, సిహెచ్.శ్రీరాములు, ప్రసాద్ తదితరులున్నారు.

## ఘనంగా వడ్డే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, జూలై 10, (ప్రభాతవామ్మండల



టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, పామన్ గుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ లో జరిగిన కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని సైదిరెడ్డి చే కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైదిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహా, మాజీ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మల్లారం మాజీ సర్పంచి దాసరి సంజయ్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహాగౌడ్, నోముల వెంకటేశ్వర్లు, పోగుల నరసింహా, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, పోగుల అంజయ్య, చెరుకు నరసింహా, ఉపేందర్ రెడ్డి, గుండాల శీను, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## తంగడపల్లి పెద్దమ్మ దేవాలయ నూతన కార్యవర్గం

చౌటుప్పల్, జూలై 10 (ప్రభాతవార్త)





చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి పెద్దమ్మ దేవాలయం నూతన కమిటీ అధ్యక్షునిగా చింతల రాజు ముందిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం సమావేశమైన కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బొల్లమోని శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులుగా గట్టు మొగులయ్య, కందుల పుల్లయ్య, గౌరవ సలహాదారులుగా బొల్లమ్మోజు వెంకటయ్య, శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా బొల్లమోని స్వామి, కోశాధికారిగా నక్క రమేష్, కార్యదర్శిగా గణేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చింతల రాజు మాట్లాడుతూ రానున్న పెద్దమ్మ తల్లి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పట్లు చేపట్టడం జరుడుతుందన్నారు. తన ఎన్నికకు సహకరించిన కుల పెద్దలు, ఆలయ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు త్రీ పేస్ విద్యుత్ సరఫరా బంద్

### విద్యుత్ ఏ.ఈ అంబాల నరసింహులు

గుండాల, జూలై 10 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 06.00 గంటల నుంచి సాయంత్రం 06.00 వరకు వ్యవసాయానికి త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఏఈ అంబాల నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూర్ మండలం బుజిలపురం గ్రామంలోని 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ,కొత్త బస్ లు ఏర్పాటు చేస్తున్నందున, వ్యవసాయానికి 3 ఫేజ్ కరెంట్ నిలిపివేయడం జరుగుతుందని ,రైతులు అందరు గమనించి సహకరించాలని కోరారు.

## విద్యార్థులకు బస్సు వసతి కల్పించాలి

*బీబీనగర్, జూలై 10 ప్రభాత వార్త*

:తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ హక్కుల రాజ్యాధికార సాధన రాష్ట్ర కన్వీనర్ విశారధన మహారాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ హక్కుల రాజ్యాధికార సాధన జేఏసీ, ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 22 లక్షల మంది విద్యార్థులు తోపుతున్నారని, వీరిలో 90 శాతం మంది విద్యార్థులు తమ చదువుతున్న పాఠశాలకు దూరంగా నివాసముంటున్నారని అన్నారు. ప్రతి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూలుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఉచితంగా గ్రామాల్లోని విద్యార్థులను పాఠశాలలకు బస్సుల



ద్వారా తీసుకెళ్లడం ద్వారా సమయం విద్యార్థుల శక్తి వృధా కాకుండా ఉంటుందని, చదువులపై శ్రద్ధ పెట్టడంతో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే భారీ ధర్నాకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ధర్మ సమాజ పార్టీ నాయకులు నరేష్ మహారాజ్, సంజీవ మహారాజ్, ఉపేందర్, ప్రకాష్, శ్రీరాములు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయంలో అన్నదానం

*గుండాల ,జూలై 10 ప్రభాతవార్త :*

గుండాల మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .హరే రామ హరే కృష్ణ ఏకనామ పారాయణం 24 గంటలు బుధవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై గురువారం 8 గంటలకు కార్యక్రమం ముగించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .మధ్యాహ్న హారతి అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి ప్రతి కార్యక్రమం నిర్వహించేందుకు మేమున్నామంటూ ఆర్థికంగా సాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ,ట్రస్ట్ చైర్మన్ జువారి కృష్ణయ్య, నాంద్ర సిద్దారెడ్డి ,రామచంద్రు, ఆవుల సురేందర్, పొడిచేటి వెంకన్న, లక్ష్మి ృ, ఐలమ్మ ,వెంకట్ లక్ష్మీ ృ, మేకల మాణిక్యమ్మ ,బొల్లం రామచంద్రు ,బొల్లం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## గురువులు దైవంతో సమానం



*భువనగిరి రూరల్ జూలై 10 ప్రభాతవార్త*

:గురు పౌర్ణమి సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో గురుపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ క్‌గౌడ్ హాజరై గురుపూజ కార్యక్రమాన్ని ప్రారంభి వివిధ రంగాల్లో పనిచేస్తున్న గురువులందరిని శాలువాలతో సన్మానించి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీనియర్ నాయకులు దాసరి మల్లేశం మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ,రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువులను సత్కరించి వారిని పూజించుకోవడం మన అదృష్టంగా భావించుకోవాలని గురువు లేనిదే ఎంత విద్య ఉన్నా ఎంత తెలివి ఉన్నా అది గుడ్డి విద్యగానే ఉంటుందని అన్నారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గురువులు ఎన్నిడి నాగేశ్వరరావు, మదిరే మల్లేశం, తోటకూరి యాదయ్య, గుర్రం కృష్ణ, రమేష్ రాజు, మంగు శరత్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోళ్ల బిక్షపతి, పాదరాజు ఉమా శంకర్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గాపతి లక్ష్మీ ృనారాయణ, నీలం రమేష్, జనగాం నరసింహ చారి, కవిత, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, రాళ్ల బండి కృష్ణ చారి, మంగు నర్సింగరావు కోల్లోజు సతీష్,యాట వెంకటేష్, కొల్లిచెల్లిని మల్లికార్జున్,ఎదుగని సంతోష్,కానుకుంట్ల రమేష్ ,తుమ్మల నగేష్, ఉషాకిరణ్ నరాల రమేష్,నరాల రాజు,వాస నర్సింగ్ ,కోళ్ళ సుధాకర్, ఎరుపుల శివ,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరల కు అమ్మితే కఠిన చర్యలు

*మద్దిరాల/జూలై10:ప్రభాత వార్త:*

ఎరువుల దుకాణాల్లో ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోబడునని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం మద్దిరాల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను పెటిలైజర్ షాపులలో ఎరువులకు సంబంధించిన విక్రయాలు చేస్తే వారికి రసీదులు తప్పనిసరి ఇవ్వాలని సూచించారు ప్రతి ఎరువుల దుకాణం ముందు ధరల పట్టికను అమర్చాలని వాటిపై స్టాక్ నిలువలు వ్రాయలని యూరియా కొరకు రైతులను ఇబ్బందుల గురి చేస్తే ఆ షాపులపై లైసెన్సులు రద్దుచేసి డీలర్ యజమానులపై చర్యలు తీసుకోబడునని తెలిపారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి అనిపొరుహి, పాల్గొన్నారు

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

*తుంగతుర్తి . జూలై 10.:ప్రభాత వార్త:*

పరిధిలోని దేవుని గుట్ట తండా వద్ద సాయిబాబా ఆలయం లో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ఐదు గంటలకుకాకడ హారతి ,అభిషేకం, గురుపూజ,పాదపూజ, అష్టోత్తర పుష్పార్చన, మధ్యాహ్నం హారతి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన వితరణవంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులు గుగ్గిళ్ళ రామాచార్యులు, ధర్మకర్త గుగులోతు బాలాజీ , భారతి.భక్తులు ఎనగందుల గిరి , గాజులమహేందర్, ఎనగందులసంజీవ. గుగులోతు రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## అక్షర సైనికునికి సన్మానం.

*తిరుమలగిరి జూలై 10 ప్రభాతవార్త.*

అక్షర సైనికుడు, ప్రజా కళాకారుడు, రచయిత, దర్శకుడు రాంపల్లి రమేష్ ను గురువారం తిరుమలగిరి మండల సామాజిక ఉద్యమ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన రాంపల్లి రమేష్ కొన్ని సంవత్సరాలుగా వివిధ దినపత్రికల్లో పని చేస్తూ నేడు దినపత్రిక ఎడిటర్ గా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తాటిపాముల గ్రామస్తులు, తోటి ఉద్యమ సహచరులు మరియు ప్రజా సంఘాలు తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎంపీ కొత్తగట్టు మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, ఉపాధ్యక్షులు గోవర్ధన్, నాయకులు మధుసూదన్ రెడ్డి, చారి తోటి సహచరులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తిరుమలగిరి తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యాపేట మాజీ ఎంపీపీలు పాల్గొని రమేష్ చేసినటువంటి సేవలను ప్రధానంగా ఎర్ర జెండా పట్టి 1990 నుంచి 2005 వరకు జరిగినటువంటి ఉమ్మడి నల్గొండ జిల్లా సాంస్కృతిక ఉద్యమంలో సాక్షరతా ఉద్యమంలో సమభావన ఉద్యమంలో కూడా అనేక విధాలుగా కృషి చేసినటువంటి వ్యక్తి రమేష్ అన్నారు. ప్రజా కళాకారునిగా, రచయితగా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక ఉద్యమాన్ని నడిపించినటువంటి, ఉమ్మడి ప్రజానాట్యమండలికి నాయకత్వం వహిస్తూ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపిస్తూ, ప్రజలను చైతన్యవంతులుగా చేసిన రమేష్ ఈనాడు ఒక దినపత్రికల్లో ఎడిటర్ గా నియామకం కావడం చాలా సంతోషకరం అభినందనీయం అని కొనియాడారు

## ఇంటి స్థలాలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్ జూలై 10 ప్రభాతవార్త:*



పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే వరకు భూపోరాటం కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం భువనగిరి పట్టణంలో ఇంటి స్థలాలు లేని పేదలు సిపిఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యాలయం నుండి ఇండ్లు లేని నిరుపేదలకు 700 సర్వే నెంబర్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలి అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎం డి జాంగిర్ గారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని ముగ్దుంపల్లి రోడ్ లో గల 700 సర్వే నంబర్ లో 2005 లో 105 మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి నేటికి 20 సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు స్థలాలు కేటాయించక పోవడం పేదల పట్ల ప్రభుత్వాల చిన్న చూపు అర్థం అవుతుందని విమర్శించారు.నూతనంగాఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా పరిష్కరిస్తుందని ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైందని,ఉండడానికి గూడులేక గుడిసెలు వేస్తే వాటిని కూల్చి తగలబెట్టడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని అన్నారుఅనంతరం కలెక్టర్ కార్యాలయంలోని జెసికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, కల్లూరి నాగమణి, పట్టణ నాయకులు బర్ల వెంకటేష్, వల్దాసు అంజయ్య, కొత్త లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డే మాన వెంకటేష్ పట్టణ నాయకులు ఈర్లపల్లి రాహుల్, నరాల నరసింహ, వల్దాసు జంగమ్మ, కొత్త లలిత, అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ఎండి రియాజ్, ఎండి సాజిద్, భూ పోరాట కమిటీ కన్వీనర్ దొడ్డి శంకర్, ఇక్కుర్తి సుజాత, ఇక్కుర్తి కళావతి, పోలిశెట్టి మంజుల, కన్నెబోయినా అరుణ, నారకాలమ్మ, అండ బోయిన కృష్ణవేణి, నాగమణి, వరలక్ష్మి ృ, బై శెట్టి మంజుల, సత్తెమ్మ, రంగపురం ప్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

*, బీబీనగర్, జూలై 10 ప్రభాతవార్త:*



ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన గొరిగే శ్రీశైలం కు ముఖ్యమంత్రి సహాయనిధి 1,25,000 ఎల్ ఓ సి చెక్కును గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికపరంగా బలహీనంగా ఉన్న రోగులకు సీఎం సహాయ నిధి చెక్కులు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ఈ పథకం పేద వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అడిగే శ్రీధర్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు దేశం విజయ్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు దేశం శ్రీనివాస్ గౌడ్, నాయకులు కాడిగళ్ళ వెంకటేష్, గొరిగే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

*తిరుమలగిరి జూలై 10.ప్రభాత వార్త:*

రుమలగిరి మండల కేంద్రంలోని తిరుమల హిల్స్ సాయిబాబా ఆలయం లో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువజామునుండే హారతి ,అభిషేకం, గురుపూజ, అష్టోత్తర పుష్పార్చన, మధ్యాహ్నం హారతి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన వితరణవంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయం ఆలయఅర్చకులు కిరణ్ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను పారదర్శకంగా నిర్వహించాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

*భువనగిరి, జులై 10 ప్రభాతవార్త*



: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాగ్ షిప్ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో "చేయూత పింఛన్ లపై" అవగాహన కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సెక్షన్ ఆఫీసర్ల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పింఛన్ల అమలులో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రధానంగా తీసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ఎంపీడీవోలు,ఎంపీ ఓలు, ఏ.ఈ.ఓ,పంచాయతీ సెక్రెటరీలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి పనులు త్వరగా పూర్తి చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఇంకా ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్లి ఇల్లు ఎందుకు కట్టుకోలేదో తెలుసుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇప్పించి ఇంటి పనులు మొదలు చేయించాలన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు కట్టే మేస్త్రి లతో మాట్లాడి తక్కువ ధరతో ఒకే రేటుతో ఇల్లు కట్టేలా చర్యలు చేపటలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇసుక, చువ్వ, కంకర, ఇటుకలు , సిమెంటు తదితర మెటరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు వచ్చేలా యాజవ రాన్యంతో మాట్లాడి సహకరించాలన్నారు. అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ లబ్ధిదారుల ఇళ్లు త్వరగా పూర్తి అయ్యేలా ప్రతి ఒక్క అధికారి పర్యవేక్షి ంచి ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ అవగాహనా కార్యక్రమానికి హాజరైన గోపాల్ రావు డైరెక్టర్ (పెన్షన్),మరియు టెక్నికల్ టీమ్ చేయూత పింఛన్ల అమలు విధానంపై సమగ్రమైన అవగాహన కల్పించారు. పింఛన్ల పంపిణీలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, పోర్టల్ పరంగా తలెత్తే సమస్యల పరిష్కార మార్గాలు వివరించారు.స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025, వనమహోత్సవం 2025 లాంటి ముఖ్యమైన కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , జిల్లా పరిషత్ సిఇఒ శోభారాణి ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

*మిర్యాలగూడ. జూలై 10 ప్రభాతవార్త:*



అంటు వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కొన్న స్ఫూర్తితో క్షయ వ్యాధి నిర్మూలనకు పాటు పడి క్షయ రహిత జిల్లాగా నల్లగొండ ని తీర్చిదిద్దామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షయ ముక్త్ భారత్ అభియాన్ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ సాంకేతికత అంతగా అభివృద్ధి చెందని రోజుల్లోనే మనదేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధులను సమర్థంగా ఎదుర్కొని పారద్రోలిన ఘనత వైద్యారోగ్య శాఖదన్నారు. క్షయ నిర్మూలనను సవాల్ గా స్వీకరించి దానిని పారదోల్లెందుకు వైద్యారోగ్య శాఖతోపాటు సంబంధిత శాఖలు కృషి చేయాల న్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు తమ విధులను సాధారణ పద్ధతిలో కాకుండా గుర్తింపు వచ్చేలా పనిచేయాల న్నారు. అందుకు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు అధికంగా ఉన్నందున అందులో పని చేసే డ్రైవర్లు, హమాలీలు,ఇతరులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ ను ఆదేశించారు. సేవాదృకృథతో పని చేసిన ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను సన్మానిస్తామన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున 20 లక్షల రూపాయల విలువ గల ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎక్స్రే మిషన్ ను వైద్య ఆరోగ్య శాఖకు ఇస్తున్నందుకు ఆమె వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) జె.శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రులు సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్, రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి. జిల్లా ఉపవైద్యారోగ్య శాఖ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కేస రవి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరీష్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ప్రతినిధులు భద్రం, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలో తుంగపాడు లో గల ఎన్ డి ఆర్, అవేష్ గోదాములను సందర్శించి అక్కడ యూరియా నిలువలను పరిశీలించారు. డిమాండ్ కనుగుణంగా యూరియా సరఫరా ఉండాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్, మార్క్ఫెడ్ డిఎం నేరెళ్ల జ్యోతి, ఇన్చార్జి ఏ డి ఏ దీ రావత్ సైదా నాయక్, పలు కంపెనీల ప్రతినిధులు, టోకు ధ ర ల డీలర్లు తదితరులున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ మైదానంలో వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి, అన్ని హంగులతో నడకదారులకు ఉపయోగపడేలా దానిని తీర్చిదిద్దెందుకు అవసరమైన చర్యలపై సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, డి ఈ వెంకన్న. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ తో సమీక్షి ంచారు.

# పంద్రాగస్ట్ నాటికి భూ సమస్యలు పరిష్కరించాలి

## .జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




*.సూర్యాపేట జూలై 10 ప్రభాతవార్త:*

పంద్రాగస్ట్ నాటికి భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆర్డీఓ లతో, తహసీల్దార్ లతో వెబ్ ఎక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భూ భారతి సదస్సులలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు సంబంధించి భూ భారతి చట్టంలోని సెక్షన్స్ అమలు చేసుకుంటూ అర్జీదారులకి నోటీసులను అందజేసి ఆన్లైన్ లో నమోదు చేయాలని తదుపరి రికార్డులు పరిశీలించి క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని ఆర్డీవోలు సమన్వయము చేసుకుంటూ తహసీల్దార్లచే వేగవంతంగా అర్జీలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు.తదుపరి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీలను గ్రామాల వారీగా సిబ్బంది ద్వారా ఆర్జిదారులకి నోటీసులు అందజేయాలని సూచించారు.నూతన రేషన్ కార్డుల కొరకు వచ్చిన ధరఖాస్తులు వేగవంతంగా క్షేత్ర స్థాయి పరిశీలిన చేయాలని తెలిపారు.ఈ వెబ్ క్స్ సమావేశంలో ఆర్డీఓ లు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఈ సెక్షన్ సూపరిటీడెంట్ సాయి గౌడ్, తహసీల్దార్ లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేద బడుగు వర్గాలకు ఆసరా

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు సిఎం సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారికి ఆసరాగా మారిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎండి.అజీజ్‌పాషా,మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజులు అన్నారు. గురువారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యా ంప్ కార్యాలయంలో లబ్ధిదారుడు ఎస్‌కె.జానిమియా రూ.60 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాలకు ప్రైవేట్,కార్పోరేట్ ఆస్పత్రులలో వైద్యం చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సిఎం సహాయనిది నుండి వారికి అండగా ప్రభుత్వం చేయూతనందిస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు గోవిందరావు,బంటు సైదులు,గంజి శివ,మచ్చా సంజీవ్‌గాంధీ,పోతబత్తినిశ్రీను,దగ్గుపాటి నాగరాజు,భాస్కర్‌రెడ్డిపాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా నిరుపేదలకు అన్నదానం

*నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూలై 10*



గురు పౌర్ణమి రోజున నార్కెట్‌పల్లి వాస్తవ్యులు దేవరశెట్టి నారాయణ కుమారుడు దేవరశెట్టి సాయి గణేష్ పుట్టినరోజు కావడంతో పాటు ఇటీవలే కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖలో ఉద్యోగం సాధించిన సందర్భంగా ఆనందోత్సాహాలతో ప్రతి నిత్యం పట్టణ కేంద్రంలో నిరుపేదలకు నిస్సహాయులకు బిక్షాటన చేసే వారికీ ఒక్క పూట కడుపునింపేందుకు ప్రారంభించిన మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 100మందికి అన్నదానం చేశారు, గురుపౌర్ణమి సందర్భంగా అర్ధ నారీశ్వరి అయిన శిరీష గురువు నందిని నాయకమ్మ పేరు మీదిగా అన్నదానం చేశారు.గురుపౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రానికి చెందిన బండారు రాంబాబు కుమార్తె బండారు దేవహర్షిణి నిరుపేదలకు మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాయిగణేష్ మాట్లాడుతూ నా తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివించి ఇంతవాన్ని చేసారు,వారి ఋణం తీర్చలేనిది.నా పుట్టినరోజున ఇంత మంది ఆకలి తీర్చినందుకు నేను నా కుటుంబం చాలా సంతోషిస్తున్నామని,మనం జవితంలో ఎలాంటి ముఖ్య రోజులు వున్నా ఇక్కడ ఇంత మంది ఆకలిని తర్చడానికి సంస్థకు ఆర్థిక సహాయ సహకారాలను అందింస్తే ఆ భగవంతుడు అందరిని చల్లగా చూస్తాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు రాంబాబు, దుదిమెట్ల వెంకన్న,నల్లగొండ శ్రీనివాసులు,బండారు రమేశ్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సిని సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**పెద్దవూర జూలై 10 ప్రభాతవార్త**



ఎల్ఓసిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు గురువారం మండలంలోనిపోతునూరు గ్రామ పంచాయతీ ఎనిమీద గూడెం గ్రామానికి చెందిన పందుల నాగయ్య కుమార్తె,వైష్ణవి అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ అవసరమై ఇటీవల నిమ్స్ హాస్పటల్ లో చేరారు. స్థానిక నాయకులు ఎమ్మెల్సీ కోటి రెడ్డి దృష్టికి తీసుకురాగా వారికి చికిత్స కొరకు 2,00,000 రూపాయల ఎల్ వో సీసీ మంజూరు చేయించారు. మిర్యాలగూడ ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందు బాధిత కుటుంబానికి గురువారం ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎల్ ఓ సి చెక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పులిచెర్ల మాజీ యం.పి.టి.సి గన్నెపాక లక్ష్మణ్,ఉన్నారు. ఈ సందర్భంగా ఎల్ వో సి మంజూరు చేయించిన ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దవూర జూలై 10 ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు పిఆర్టియు పెద్దవూర మండల శాఖ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధానకార్యదర్శి మేకల జానారెడ్డి జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల పులిచెర్ల లో మాట్లాడుతూ త్వరలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే పెండింగులో ఉన్న కరువు భత్యాలు విడుదలకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే క్యాష్లెస్ ఆరోగ్య కార్డులు అందించేందుకు రాష్ట్ర సంఘం కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండలఅధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శిదుర్గాప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్రామ్నాయక్. నమిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధానో పాధ్యాయులు కె సుదర్శన్, జిల్లా ఉపాధ్యాక్షురాలు శ్రీమతి లక్ష్మీ ్మ ప్రభ ,శ్రీ కళా రామమూర్తి , రహీంపాశా సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డిని కలిసిన పులిమాల కృష్ణారావు

పెద్దవూర జూలై 10 ప్రభాతవార్త



దళిత రత్న అవార్డు అందుకున్న పులిమాల కృష్ణారావు మాజీ మంత్రివర్యులు కుందూరు జానా రెడ్డిని గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందర్భంగా జానా రెడ్డి పులిమల కృష్ణారావు ను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ కర్నాటి లింగారెడ్డి హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రిటైర్డ్ విఆర్ఓ నరసింహారావు లు అభినందిస్తూ సన్మా నించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ ఆదాస్ నాగరాణి విక్రమ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొనిగా విద్యాసాగర్ మాల మహానాడు నాయకులు జంగాల దామోదర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్

**చిట్యాల, జులై 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. గురువారం చిట్యాల పట్టణ కేంద్రంలోని కూడలిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా కొనసాగించినప్పటికీ, గత ప్రభుత్వాలు బకాయిలు పెంచి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేశాయని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా బకాయిలు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.8158 కోట్ల వరకు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వం నుంచి ఫీజులు రావడం లేదని విద్యార్థుల నుంచే డబ్బులు వసూలు చేస్తున్నాయని,



ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని వివరించారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి పెడుతున్న పరిస్థితిని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం అప్రమత్తమై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు రవీందర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జీవన్, ప్రణీత్, భార్గవ్, రామ్, నిఖిల్, రాము, శ్రీనాధ్, మహేష్, విద్యార్థినీలు రమ్య, భార్గవి, ఉమా, మనీషా, శ్వేత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో మిల్లుల కాలుష్య భూతం

### తహసీల్దార్‌కు బీజేపీ వినతిపత్రం



**చిట్యాల, జూలై 10, ప్రభాతవార్త.:** చిట్యాల పట్టణంలోని వెంకటేశ్వర మోడరన్ రైస్ మిల్, వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్, ఎంపీఎల్ కంపెనీ మిల్లుల నుండి వెలువడుతున్న నల్లటి బూడిద కాలుష్యం గాలిలో వెదజల్లి పోతుండటంతో పట్టణంలోని అన్ని వార్డుల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నా రని పలువురు బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తినే తిండి, తాగే నీరు, ఇళ్ల గాలి అంతా బూడిదతో కలుషితమవు తుండటంతో ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, చికిత్స ఖర్చులు భరించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు తక్షణ శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన ఈ మిల్లులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మిల్లులను సీజ్ చేసి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు చికిలంమెట్ల అశోక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహాలింగం యాదవ్, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందాటి చంద్రారెడ్డి, గంజి గోవర్ధన్, నల్ల మల్లారెడ్డి, నరాముల లక్షీ ్మనరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు బాధ్యత తీసుకోవాలి

### – చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్


**చిట్యాల రూరల్, జూలై 10, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం బుధవారం రాత్రి చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తప్పుదోవ పడుతున్నారని, చెడుదారిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి, డ్రగ్స్, వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, వాటి సాకారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. మాదకద్రవ్యాల అమ్మకం, వినియోగంపై ఎవరికైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు



తెలపాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో అమూల్యమైన ప్రాణాలు నశిస్తున్నాయని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ఈ ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిసిఆర్‌బి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, ఎఎస్సై వెంకన్న, విలేజ్ పోలీస్ కానిస్టేబుల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నిడమనూరు ప్రభాతవార్త జులై 10



గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువారం మండలంలోని, వెంకట్ నగర్, శాఖాపురం, నారమ్మ గూడెం గ్రామాలలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల లో ప్రత్యేక పూజ కార్యక్రమా లను నిర్వహించారు. ఆయా ఆలయాలలో తెల్లవారుజామున కాగడ, హారతి, బాబాకి 108 కలశాలతో కలశాభిషేకం, పంచామృతాభిషేకం, పుష్పార్చన, హారతి, సామూహిక విష్ణు సహస్ర స్తోత్రం పారాయణం, సామూహిక సచ్చరిత్ర పారాయణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం పురవీధుల్లో సాయి నాధుని గ్రహ ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ కమిటీ ప్రజలు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన సాగర్ల సత్తయ్యకు ఘన సన్మానం

చిట్యాల రూరల్, జూలై 10, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత, కవి సాగర్ల సత్తయ్య ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వట్టిమర్తి గ్రామంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కందమ కరంధం, కుందెన, బర్కతి వంటి విలువైన గ్రంథాలను రచించిన సాగర్ల సత్తయ్య డాక్టరేట్ పొందడం గ్రామానికి గర్వకారణం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని గ్రంథాలు రాసి గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిరబోయిన రవికిరణ్, సంకబుడ్డి జనార్ధన్, సాగర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

